Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 119 | ఆదివారం | డిసెంబర్ 28, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No :119 | Sunday | 28 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# ప్రజాభిప్రాయానికే పెద్దపీట

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

## జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పుచేర్పులు

- 927 అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘ చర్చ
- నెల్లూరు జిల్లాకే గూడూరు...
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- జిల్లాల పునర్విభజనపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ

కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల కాగా.దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా... వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు :** గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

2 లో



జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్'

# నిరసనలు

## రాహుల్ గాంధీ

- ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ
- ఉపాధి హామీ పేదల పని హక్కు అని ఉద్ఘాటన
- కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య

**ప్రజాభూమి ప్రతినిధి, ఢిల్లీ :** ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు.

వివరాలు 2లో..

# గ్రేటర్ విజయవాడ, తిరుపతిలకు బ్రేక్

- సాంకేతిక కారణలాతో కొతకాలం వాయిదా
- పురపాలకశాఖ మంత్రి నారాయణ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు.

జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి పక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ.

2 పేజీలో..



# రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే

## ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా?

- వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోంది
- అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు
- గర్భిణీని దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారు.
- శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే
- కూటమి ప్రభుత్వ పాలన.. రాష్ట్రంలో ఎటువంటి హింస సహించదు, ఉపేక్షించదు
- హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : రాజకీయ ముసుగులో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శిస్తున్న ఉన్మాదపు చర్యలపై రాష్ట్ర హెూం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజానికి హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైఎస్ఆర్సిపి నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైఎస్ఆర్సిపి శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.

2 పేజీలో..

ఇది ఒక సైకో తత్వానికి పరాకాష్ఠ. కేవలం కత్తుల ప్రదర్శనతో ఆగకుండా, ఆ కత్తులతోనే మూగజీవాలను బలి ఇచ్చి, ఆ రక్తాన్ని తమ నాయకుడి ఫ్లెక్సీలకు అభిషేకం చేయడం అత్యంత అమానుషం. ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజానికి ఏం సందేశాన్ని ఇస్తున్నాయని ప్రశ్నించారు. "రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోంది.



# ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

## మల్లికార్జున ఖర్గే

- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, ఢిల్లీ :

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు. దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు.

- మిగతా 2లో..



# రాజధాని రైతు హఠాన్మరణం..

## రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్

- రాజధాని రైతు దొండపాటి రామారావు ఆకస్మిక మృతి
- మంత్రి నారాయణ సమావేశంలో గుండెపోటుతో కుప్పకూలిన వైనం
- మృతుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా కుటుంబానికి అండగా ఉండాలని మంత్రి, ఎమ్మెల్యేకు సీఎం ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాజధాని ప్రాంతంలో జరిగిన ఓ విషాద ఘటనలో మరణించిన రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వివరాల్లోకి వెళితే, తుళ్లూరు మండలం మందడంలో ఎన్-8 రహదారి అంశంపై శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న దొండపాటి రామారావు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు.

- మిగతా 2లో..



# ప్రజాభిప్రాయానికే పెద్దపీట

మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యథావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.

**ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యథావిధిగానే..**

- శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం
- అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.
- కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం
- అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం
- కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం
- కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...
- పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు
- చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం
- చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు
- శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం
- పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### హిందువులు లక్ష్యంగా

# బంగ్లాలో దాడులు !



బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమార్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరిం చలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు.విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హాదీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగు తుందని ప్రకటించారు. హాదీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మన్ సమాధిని సందర్శించి నివాళు లర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

# రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే



అధికారం కోల్పోయినా ఇంకా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించడానికి, ప్రజల్లో అలజడి సృష్టించడానికి ఎంతటి నేరానికైనా వీరు వెనకాడటం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. "ఇంట్లో పిల్లల లేదా పెద్దల పుట్టినరోజులు మనందరం ఎంతో పవిత్రంగా, ప్రేమగా జరుపుకుంటాం. కానీ వైఎస్ఆర్సిపి నాయకులు గంగమ్మ జాతరలో పొట్టేలును కోసినట్లుగా వీధుల్లో కత్తులు తిప్పుతూ రౌడీయిజం చేయడం దారుణం. ఇలాంటి ఉన్మాద చర్యలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల సమక్షంలోనే వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ, సమాజంలో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో సాగుతున్న ఈ "ఫ్యాక్షన్ సంస్కృతి" రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ట. గర్భిణీలకు గౌరవం ఇచ్చే మన సంస్కృతిని మంటగలిపి, పసికందు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సైకోలపై కఠిన చర్యలు తప్పవు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోంది. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. "2029లో ఇలాగే నరుకుతాం" అని బహిరంగంగా ఫ్లెక్సీలు కట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. గర్భిణీపై దాడి చేసిన వ్యక్తిని కాపాడటానికి, అతను జనసేన కార్యకర్త అని వైఎస్ఆర్సిపి నేతలు అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. జగన్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన వారు టపాసులు ఎందుకు కాలుస్తారో ఆ మాత్రం ఇంగితం లేదా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు నాయుడు ఫ్యాక్షనిజాన్ని, మత విద్వేషాలను ఉక్కుపాదంతో అణిచివేసి రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచారు. కానీ నేడు వైఎస్ఆర్సిపి రాజకీయ ముసుగులో కొత్త తరహా రౌడీయిజాన్ని పురికొల్పుతూ, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోంది. క్రోనలాజికల్ డేటా ప్రకారం చూస్తే, ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో 18 ఏళ్ల లోపు పిల్లలు కూడా కత్తులు పట్టుకుని రోడ్ల మీదకు వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గంజాయితో యువతను పాడుచేసిన జగన్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి వారిని నేరస్థులుగా మారుస్తున్నారు. మీ పిల్లలను ఏ పార్టీ వెనుక పంపిస్తున్నారో ఆలోచించుకోవాలి. ఆస్తి కోసం సొంత తల్లిని, చెల్లిని కోర్టులకు ఈడ్చిన వ్యక్తి, రేపు మీ పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటే రక్షిస్తాడని అనుకోవడం భ్రమ. అరాచక శక్తుల వెనుక పంపి పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులను కోరారు. డాక్టర్ సుధాకర్ వేధింపులు, ఎమ్మెల్సీ అనంతబాబు ద్వారా డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య (డోర్ డెలివరీ), చెల్లిని ఏడిపించారని ప్రశ్నించిన అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటనలు మర్చిపోలేం. అధికారంలో ఉన్నా లేకపోయినా హింసను ప్రేరేపించడమే వైఎస్ఆర్సిపి నైజం. 11 సీట్లకు పరిమితం చేసినా ప్రజల తీర్పులో మార్పు రాలేదని, ఇంకా ఉన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. "నాయకుడిగా పక్కన పెట్టు.. కనీసం మనిషిగా ఇలాంటి హింసను ఎలా సమర్థిస్తావు?" అని జగన్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేదలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు మెడికల్ కాలేజీలను నిర్మిస్తుంటే, టెండర్లు వేసే వారిని అరెస్ట్ చేస్తానంటూ జగన్ బెదిరించడం ఆయన వినాశకర ఆలోచనలకు నిదర్శనం. గతంలో లాగే మళ్లీ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డి తన మనుషులను పంపి ఎన్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా, వారిని ఎలా అరికట్టాలో మాకు తెలుసు. ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు నాయుడు గారు, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని "రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలో లాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ 4% తగ్గింది. శాంతిభద్రతలు బాగున్నాయి కాబట్టే గూగుల్ వంటి డేటా సెంటర్లు, భారీ పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ తన రౌడీ మూకలతో అలజడి సృష్టించాలని చూస్తున్నారు. బాబాయి హత్యను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చి, ఎంతోమంది ప్రాణాలను తీసి, అవినీతికి పాల్పడిన చరిత్ర జగన్ ది. 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాకుండా యువతను సైకోలుగా మారుస్తున్నారు. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. కత్తులు పట్టుకునే నాయకుడి వెనుక మీ పిల్లలను పంపి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. భరోసా ఇచ్చే నాయకుడిని ఎంచుకోండి. 17, 18 ఏళ్ల వయసున్న పిల్లలు ఇంటర్, డిగ్రీ చదువుకుంటూ రేపు పొద్దున తమను చూసుకుంటారని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అటువంటి బిడ్డల చేతికి కత్తులు ఇచ్చి, రక్తాభిషేకాలు చేయించి వారిని జైలు పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబాలకు ఏం సమాధానం చెప్తారు? అని ప్రశ్నించారు. కార్యకర్తలు తప్పు చేస్తే సరిదిద్దాల్సింది పోయి, "రప్పా రప్పా నరుకుతామంటే తప్పేంటి?" అని ఆ పార్టీ అగ్రనేతలే మాట్లాడటం వారి ఉన్మాదానికి నిదర్శనం. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ మాటలో సంస్కారం ఉండాలని, మనం మాట్లాడే మాట కోట్లాది మందికి ఆదర్శంగా ఉండాలని మాకు నేర్పిస్తారు. బహిరంగంగా కత్తులు పట్టుకుని తిరగడం 'ఆర్మ్స్ యాక్ట్' కింద నేరం. ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చట్టం ముందు ఎవరూ అతీథులు కాదు, నేరస్థులు మాత్రమే. అనకాపల్లి జిల్లాలో రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయడంపై స్పందిస్తూ.. పోలీసులు పూర్తి ఆధారాలతో, చట్టపరమైన నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. 19 కేసులు ఉన్నా కూడా బుద్ధి మారని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం తప్పేమీ కాదని, కోర్టులు కూడా దీనిని గమనిస్తాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఫ్యాక్షనిజాన్ని అణిచివేసే క్రమంలో సొంత పార్టీ వారైనా సరే తప్పు చేస్తే కేసులు పెట్టిన చరిత్ర ఉంది. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు. రౌడీయిజం చేస్తూ, కత్తులతో రోడ్ల మీద తిరుగుతామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అవసరమైతే అటువంటి వారిని రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనకాడం. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం మా ఉద్దేశం అయితే, వారిని జైలు పాలు చేయడం వైఎస్ఆర్సిపి ఉద్దేశం. ఇలాంటి కత్తులు పట్టించే నాయకుల వెనుక వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని" అని యువతకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఆటంకం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదు. అది వైఎస్ఆర్సిపి అయినా, టిడిపి అయినా, జనసేన లేదా బిజెపి అయినా.. ఎవరైనా సరే రోడ్ల మీద ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. లా అండ్ ఆర్డర్ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. ఈ ఒకటిన్నర ఏళ్లలో లక్షల కోట్ల పెట్టుబడులు, వేల ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తున్నాయి. గూగుల్ వంటి డేటా సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. ప్రజల్లో భద్రతా భావం పెరిగింది. ఈ నమ్మకాన్ని దెబ్బతీసి, రాష్ట్ర ఉనికిని ప్రమాదంలో నెట్టడానికే జగన్మోహన్ రెడ్డి తన రౌడీ మూకలతో అలజడి సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11,12 నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే పద్ధతిలో జంతుబలులు, కత్తులతో ప్రదర్శనలు జరిగాయంటే.. ఇది యాదృచ్ఛికం కాదు, ముందస్తుగా పన్నిన కుట్ర అని స్పష్టమవుతోంది. రోడ్ల మీద మూగజీవాలను నరుకుతూ వీడియోలు తీయడం ఆ పార్టీ సైకో తత్వానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి చిన్న పిల్లల చేతికి కత్తులు ఇచ్చి జైలు పాలు చేస్తున్నారు. రేపు ఆ పిల్లలకు ఉద్యోగాలు రావు, భవిష్యత్తు శూన్యమవుతుంది. దీనికి విరుద్ధంగా మా నాయకుడు లోకేష్ బాబు గారి విజ్ఞతను గమనించండి. ఎక్కడైనా చిన్న పిల్లలు పార్టీ జెండా పట్టుకున్నా, పార్టీ టీషర్టులు వేసుకున్నా.. "రేయ్! నీకు చదువుకునే వయసు, రాజకీయాలు ఎందుకు?" అని జెండా పక్కన పెట్టించి చదువుకోమని పంపించే సంస్కృతి మాది. ఏ నాయకుడు మన బిడ్డల భవిష్యత్తు కోరుకుంటున్నాడు, ఏ నాయకుడు వారిని నేరస్థులుగా మారుస్తున్నాడు అన్నది తల్లిదండ్రులు ఆలోచించాలి. ఇటువంటి ఉన్మాద రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం అంటే మన బిడ్డల భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమే. "రాజకీయ పార్టీ నాయకుడిగా కాకుండా, ఒక బాధ్యత గల పౌరురాలిగా చెబుతున్నాను.. ఇలాంటి సైకోయిజాన్ని ప్రజలు గ్రహించాలి. చట్టాన్ని అతిక్రమించే ఎవరినైనా సరే కటకటాల వెనక్కి నెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

### జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో

# అభియాన్' నిరసనలు

ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు.సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.




### ఆ పథకం రద్దు చేసి పేదల

# కడుపు కొట్టారు

ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.



### రాజధాని రైతు

# హఠాన్మరణం..

ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, శనివారం రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారికి భరోసా ఇచ్చారు. రామారావు కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని, వారికి అండగా ఉండాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌ను ఆయన ఆదేశించారు. రైతు సమావేశంలో ఈ దురదృష్టకర ఘటన జరగడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.



### గ్రేటర్ విజయవాడ,

# తిరుపతిలకు బ్రేక్

ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ఎ÷-లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం

**బందరు నగరాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుతాం**
**బందరులో ప్రతి వీధిలో రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తాం**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
బందరు నగరానికి నూతన శోభను చేకూర్చనుస్తానని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం నగరంలోని గిలకల దిండి 20వ డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మచిలీపట్నం 20వ డివిజన్ గిలకలదిండిలో డ్రైనేజ్, మంచి నీటి



పైపులైన్, గ్రామీణ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 2014-19 మధ్య కాలంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టాం.. గిలకలదిండి ప్రాంత ప్రజలకు తాగు నీరు పంపిణీ చేయడం కోసం వాటర్ ట్యాంకు నిర్మిస్తే.. దాన్ని వినియోగించుకో లేదన్నారు. తాజాగా రూ.30లక్షల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. . నియోజకవర్గంలో డ్రైనేజ్ పనుల కోసం ఇప్పటికే రూ.12 కోట్లు ఖర్చు చేశాం. నగరంలో మురుగునీటి వ్యవస్థకు సంబంధించి అక్కడక్కడ వదిలేసిన కాలువలను అనుసంధానం చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి 13 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. అమృత్ 2.0 పథకం కింద మరో రూ.70 కోట్ల వ్యయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయబోతున్నామన్నారు. అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి నూతన శోభ తీసుకొస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ , మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ , రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్ , స్థానిక నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్, రమేష్, లోగిశెట్టి స్వామి, ఇలియాస్ పాషా, బచ్చుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డు



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి
సాహితీ సాంస్కృతిక రంగాలలో గత రెండు దశాబ్దాలుగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవార్డును హైదరాబాదులో ఆటా వేడుకలు సందర్భంగా 27 వతేది సాయంత్రం రవీంద్ర భారతిలో ముగింపు ఉత్సవసభలో అందు కున్నారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆటా అధ్యక్షులు చల్లా జయంత్, సతీష్ రమా శ్యామ్ రెడ్డి, ముదిరెడ్డి తదితరుల చేతుల మీదుగా ఆటా లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు.సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడెమీ యువపురస్కారం కూడా 2014 లో అందుకొన్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలీన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన & అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు. వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీ లు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానం పై చికాగో, నాటా ఆహ్వానం పై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థల నుండి ఇదివరకే పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా భూమి ప్రతినిధి డి రాజా హాన్నారు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆట అవార్డు అందుకున్న అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.






# ఘనంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు జన్మదినోత్సవ వేడుకలు

**హరీష్ బాబు జన్మదినోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నాయకులు**

ప్రజాభూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో, దిమ్మిల సెంటర్లో, కాలేజ్ సర్కిల్లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దిమ్మిల సెంటర్, కాలేజ్ సర్కిల్ ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ బాబు కుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మూడవ వార్డులో కూడా పేదలు, నిరుపేదలకు అన్నదానం చేసి మానవీయ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల ప్రేమ, ప్రజల ఆశీర్వాదాలే నా బలం అని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ధర్మవరం అభివృద్ధికి, ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్ర, బిల్లే శ్రీనివాసులు, సొమ్లా నాయక్, చిన్న లింగ మయ్య, గంగాధర, పోతుకుంట రాజు, డీ. చెర్లో పల్లి నారాయణస్వామి, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, వివిధ మోర్చా నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువమోర్చా కార్యకర్తలు, ధర్మవరం బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరావతి రైతులకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**- బూటకపు గ్రామ సభలతో ఇంకెంతో కాలం మాయచేస్తారు?**
**- భూములిచ్చి పదేళ్లైనా రైతులకు దక్కని న్యాయం**
**- తీవ్ర ఆవేదనలో రాజధాని రైతాంగం**
**- ఇప్పటికైనా రైతులకు వాస్తవాలు చెప్పాలి**
**- భూములతో పాటు ప్రాణాలు త్యాగం చేసినా పట్టించుకోని ప్రభుత్వం**
**- ఆగ్రహం వ్యక్తం చేసిన మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయడంలో విఫలమైన కూటమి సర్కారు... భూమిలిచ్చిన రైతులతో చెలగాటమాడుతోందని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.."కూటమి ప్రభుత్వం బూటకపు గ్రామ సభలతో రామారావు వంటి రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిప్డారు. అన్నం పెట్టే భూమిని, నీడనిచ్చే ఇంటిని, ఆఖరుకి ప్రాణాన్ని కూడా రాజధాని కోసం త్యాగం చేసిన రైతు రామారావు కుటుంబానికి ఈ ప్రభుత్వం వాగులో ప్లాటు కేటాయించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. పదేళ్ల క్రితం రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఇప్పటికీ ప్లాట్లు కేటాయించకుండా మాయమాటలు చెబుతున్న సీఎం చంద్రబాబు.. మళ్లీ భూసేకరణ ఊసెత్తడంతో రైతుల్లో ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయని తేల్చి చెప్పారు. ఏడాదిన్నరలోనే రూ. 2.81 లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు, ప్రజలకిచ్చిన హామీలతో పాటు అమరావతి రైతులకిచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలోనూ ఎందుకు చిత్తశుద్ధి ప్రదర్శంచడంలేదని నిలదీశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అమరావతి ప్రాంతమంతా నీట మునిగిందని, హైవేను 50 మీటర్లు తొలగిస్తే కానీ నీరు బయటకుపోని పరిస్థితి ఉన్నా.. చంద్రబాబు మాత్రం అంతర్జాతీయ రాజధాని అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులను వంచించడం ఇకపై సాధ్యం కాదని, ఇప్పటికైనా అమరావతిపై రైతులకు వాస్తవం చెప్పాలని దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణం కోసం తన పొలంతోపాటు ఇంటిని సైతం ఇస్తే ఫలితంగా ప్రభుత్వం తనకి వాగులో ఇంటి స్థలం ఇచ్చిందని, ఫలితంగా తన బతుకు రోడ్డున పడినట్టయిందని గ్రామ సభలో ఆవేదన చెందుతూ దొండపాటి రామారావు అనే రైతు గుండెపోటుతో మరణించడం బాధాకరం. మంత్రి నారాయణ చెప్పడం వల్లే వాగులో ప్లాట్లు ఇచ్చారంటూ రైతు రామారావు మరణించడానికి కొద్ది క్షణాల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. అందరికీ సీడ్ యాక్సెస్ రోడ్‌లోనే స్థలాలు ఇవ్వాలన్న రైతు.. ముక్కలు ముక్కలుగా ప్లాట్లు ఇస్తే తమ గొంతు కోసినట్లు అవుతుందన్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పి.. ఆ రైతు కుప్పకూలిపోయారు. సాక్షాత్తు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావన్‌కుమార్‌ల ముందే రామారావు కుప్పకూలి చనిపోయిన సంఘటనతో కూటమి పాలన కారణంగా అమరావతి రైతులు ఇన్నాళ్లు మౌనంగా అనుభవిస్తున్న ఆక్రందనను బహిర్గతం చేసింది. రామారావు తన భూమిని, ఇంటిని ఆఖరుకి ప్రాణాన్ని కూడా అమరావతి కోసం త్యాగం చేశాడు. ప్రతిఫలంగా కూటమి ప్రభుత్వం ఆయనకు వాగులో ప్లాటు కేటాయించి నిలువునా ముంచేసింది.

ఇంతకన్నా దారుణం ఇంకోటి ఉంటుందా? అమరావతి రైతులు గొంతెమ్మ కోర్కెలేవీ కోరడం లేదు. ఏవైతే వాగ్ధానాలు ఇచ్చారో అవే నెరవేర్చమని అడుగుతున్నారు. అమరావతికి భూములిచ్చి దాదాపు పదేళ్లు దాటిపోయినా ఇంతవరకు ప్లాట్లు ఇవ్వకపోవడంతో తమ పరిస్థితి ఏమవుతుందో అర్థంకాక రైతులు సతమతం అవుతున్నారు. ఆకు కూరలు, కూరగాయలు పండించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతుల నుంచి ప్రభుత్వం ఆ పొలాలను తీసుకుంది. వారికి ప్రత్యామ్నాయంగా ప్లాట్లు రాకపోవడంతో బతుకుదెరువు కష్టమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా మరో 30 వేల ఎకరాలకు పైగా భూసేకరణ చేస్తామన్న ప్రభుత్వం నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అమరావతి ప్రపంచ రాజధానిగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. దాని కోసం భూములిచ్చిన రైతులకి చేసిన వాగ్ధానాలను మాత్రం గాలికొదిలేశారు. ప్రతి రైతుకీ భూమే జీవానాధారం. అలాంటి భూమినే లాక్కుని ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా ఏళ్లకు ఏళ్లు సాగదీస్తుంటే ఆ కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రభుత్వం ఆలోచించడం లేదు. వర్షాల కారణంగా నీరు బయటకు వెళ్లే మార్గం లేక అమరావతి ప్రాంతమంతా మునిగిపోయే వరకు ఈ ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించలేదు. హైవేను 50 మీటర్లు పగలగొడితే గానీ నీరు బయటకు పోలేదు. రైతుల జీవితాలతో ఆడుకోవడం ఆపాలికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరలో దాదాపు రూ. 2.81 లక్షల కోట్లు అప్పులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత లేదా? ఆ అప్పుల్లో రూ. 10 వేల కోట్లు అమరావతి కోసం రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడం కోసం వెచ్చించలేరా? రైతు బిడ్డను అని చెప్పుకునే సీఎం చంద్రబాబుకి రైతులు ఆవేదన ఎందుకు అర్థం కావడం లేదు? రైతుల ఉసురు తీసుకుంటే ప్రభుత్వం మనుగడ సాగించడం అసాధ్యం అనే విషయాన్ని మర్చిపోతే వారికే నష్టమని హెచ్చరిస్తున్నాను. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించి ముందుగా రాజధాని ప్రాంతంలో ఉన్న రైతులందరి కన్నీళ్లు తుడవాలి. రైతులకిచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలి. అమరావతిపై రైతులకు వాస్తవాలు చెప్పాలి. రైతు కుటుంబాలతో ఆటలాడుకోవడం మానుకోవాలి. అబద్ధాలతో ఇంకా ఎంతోకాలం రైతులను మోసం చేయలేరని గుర్తుంచుకోవాలని వేమారెడ్డి తేల్చి చెప్పారు. అమరావతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఐదుగురు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
2010 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐఏఎస్ అధికారులను సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్–14)కు, క్యాడర్‌కు సమానంగా, 2026 జనవరి 1 నుండి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ప్రభుత్వ కార్యదర్శులు గా పదోన్నతి పొందిన అధికారులలో చదలవాడ నాగరాణి , డా. నారాయణ భరత్ గుప్తా, అమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పదోన్నతుల అనంతరం డా. నారాయణ భరత్ గుప్తాను అదే పదవిలో కొనసాగిస్తూ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, ఆర్‌యూఎస్ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కొనసాగిస్తున్నారు. అమ్రపాలి కాట ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. గంధం చంద్రుడిని కార్మిక శాఖ కమిషనర్‌గా నియమిస్తూ, పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.వి. శేషగిరి బాబును రిలీవ్ చేశారు. చదలవాడ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా అదే పదవిలో కొనసాగనున్నారు. అవసరమైన చోట్ల పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్, క్యాడర్ సమానత్వానికి సంబంధించిన ఉత్తర్వులు వేరుగా జారీ చేస్తామని ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు.

## దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేత ..పునరుద్ధరణ

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడ దుర్గగుడికి విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.3.08 కోట్లుగా ఉన్నాయంటూ ఏపీసీపీడీసీఎల్ (ఏపీసీపీడీసీఎల్ ) అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. 2023 ఫిబ్రవరి నుంచి బిల్లులు చెల్లించలేదని విద్యుత్ శాఖ చెబుతుండగా, బకాయిలపై పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో హెచ్‌టీ లైన్ నుంచి విద్యుత్‌ను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యపై దేవస్థానం భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. అయితే భక్తులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సేవలకు అంతరాయం లేకుండా జనరేటర్ల సాయంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. అలాగే తమ సోలార్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను వినియోగిస్తున్నామని పేర్కొంటూ, నెట్ మీటరింగ్ కోసం విద్యుత్ శాఖను పలుమార్లు కోరినప్పటికీ సాంకేతిక కారణాలంటూ ఉత్పత్తి అయిన విద్యుత్‌ను APCPDCL నమోదు చేయలేదని దేవస్థానం ఆరోపించింది. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని నిన్న సాయంత్రమే దుర్గగుడి ఈవోకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థాన ఈఓ (E.O.) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆలయ పరిసరాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడింది.

## నల్లగుంట్ల గిరిజన గూడెంలో పొలం బడి కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి
పెద్దదోర్నాల మండలం నల్లగుంట్ల గిరిజన గూడెంలో పొలం బడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలోశనివారం జరిగింది. ఈ కార ్యక్రమ ంలోమ ండ ల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ నల్లగుంట్ల గిరిజన గ్రామంలో రైతులు వేసిన కంది పంటను ఎంపిక చేసామన్నారు.క్షేత్ర పర్యటనచేసి పర్యావరణ విశ్లేషణచేసి,కందిపంట ప్రస్తుతం పూత దశ లోఉంది అన్నారు.రైతులు అందరు వేప గింజల కాషాయం లేదా వేప నూనే 5 ఎంఎల్ /1లీటర్ నీటిలోకలిపి పిచికారీ చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమం లోఎంపీఓ పార్వతి బాయి,రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని లాంటిది

**– టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర**

ప్రజాభూమి, వేంపల్లె
సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు పేదలకు సంజీవిని లాంటిదని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. శనివారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) చేతుల మీదుగా లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్ర మాట్లాడుతూ పేదల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు. ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఎలాంటి ఆపద సంభవించిన నేనున్నాను అనే ధైర్యాన్ని నింపుతూ అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, బద్రత లపై కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అభిప్రాయపడ్డారు.



## సబ్ జూనియర్ బాలికల సౌత్ జోన్ హాకీ పోటీలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అస్మిత కే లో ఇండియా హాకీ సబ్ జూనియర్ బాలికల సౌత్ జోన్ హాకీ పోటీలు రెండవ రోజు శనివారం ఉత్సాహ భరితంగా సాగాయి. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిధులుగా కడప జిల్లా హాకీ ప్రెసిడెంట్ సీఐ రవిచంద్ర హాజరై టోర్నమెంట్ డైరెక్టర్ కే.భవానీ శంకర్ తో కలిసి క్రీడాకారులతో పరిచయ కార్యక్ర మాన్ని నిర్వహించా రు. అనంతరం వారు మ్యాచ్ తిలకించారు. తమిళనాడు కేరళ మధ్య జరిగిన మొదటి మ్యాచ్లో కేరళ టీం పై తమిళనాడు 8 గోల్స్ తో విజయం సాధించింది. అనం తరం ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక జట్ల మధ్య జరిగిన రెండవ మ్యాచ్ లో కర్ణాటక టీం పై ఆంధ్ర ప్రదేశ్ మూడు గోల్స్ చేసి విజయం సాధించింది. ఈ పోటీలలో జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్,ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రెటరీ రవికుమార్, పులివెందుల హాకీ కోచ్ రవి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవంలో రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు.ఏలూరు ఆర్.ఆర్.పేటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని శనివారం సందర్శించిన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్వామివారిని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.శ్రీ వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాస్ రావు, నంగులూరి సత్యనారాయణ, భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి ఆకులతో అందమైన కళాకృతులు





ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కొబ్బరి ఆకులతో కళాకారులు తయారుచేసిన అందమైన కళాకృతులు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. కొబ్బరి ఆకులతో కళాకారులు ఎంతో ఆకర్షణీయంగా తయారుచేసిన వెంకటేశ్వర స్వామి, ప్రధానమంత్రి మోడీ, చిరంజీవి రూపాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు, అందర్నీ ఆకట్టుకుంటున్నాయి.

## సంప్రదాయ ఆహార ఉత్సవం అభినందనీయం

-మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

వివిధ రాష్ట్రాల ఆహారపు అలవాట్లు,అయా రాష్ట్రాల సంప్రదాయలను పరిచయం చేస్తూ తపస్య విద్యాసంస్థ గొప్ప కార్య క్రమాన్ని నిర్వహించిందని చింతల పూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ అన్నారు. కామ వరపుకోటలోని తపస్య విద్యా సంస్థ శనివారం నిర్వహించిన సంప్రదాయ ఆహారోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్టాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎపి,ఒడిస్సా,జారండ్ వంటి దేశం లోని ఇరవైఒక్క రాష్ట్రాల ఆహారం ఇతర సంప్రదాయాలనుపరిచయం చేయడం ముదావహమన్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం ఇదే ప్రధమమని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు దేశంలోని ఇతర సంస్కృతీసంప్రదాయాలు, ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్య క్రమాన్ని నిర్వహించిన స్కూల్ ఛైర్మన్ తోకల రాజేష్,అకడమిక్ డైరెక్టర్ జగన్ లను మురళి అభినందించారు. తాడిచర్ల సర్పంచ్ పార్థసారథి, ఆడమిల్లి సర్పంచులు పసుమర్తి పార్థసారధి, ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు తడికలపూడి సొసైటీ ప్రశిడెంట్ తూతా బాలాజీకుమార్, కామవర పుకోట మాజీ సర్పంచ్ ఘంటా సత్యంబాబు,టిడిపి మండల ప్రశిడెంట్ కిలారు సత్యనారాయణ జనసేన నాయకులు ఎం.శ్రీను, వీరబాబు,బిజెపికి చెందిన కాకి సురేష్ కుమార్, నందూరి భాను,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 48గంటలలో మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానికపోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఒక మహిళ హత్య కేసును 48 గంటలలో పోలీసులు చేదించగలిగారని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు తెలిపారు. బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన సాయంత్రం 4 గంటలకు బుట్టాయగూడెం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఒక మహిళ మృతదేహం ఉన్నట్లు తమకు అందిన సమాచారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఈ కేసులో మహిళ మృతదేహం గురించి ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ, సాంకేతిక ఆధారాలతో, అనేక సాక్షాలు సేకరించి కేసును ఛేదించి, ముద్దాయిని 48 గంటల్లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మృతురాలి వివరాలను తెలుపుతూ మృతురాలు పామర్తి శిల్పారాణి,(25) కొయ్యలగూడెం మండలం సరిపల్లికి చెందిన మహిళని,భర్త వెంకటేశ్వర రావు (పోతవరం) రెండు సంవత్సరాల క్రితమే మరణించాడని తెలిపారు. ప్రస్తుతం ఆమె జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. నిందితుడు ఎడ్లపల్లి గణేష్(19), కొయ్యలగూడెం మండలం రామానుజపురం గ్రామానికి చెందిన వాడని వివరించారు. మృతురాలికి, నిందితుడికి మధ్య వ్యక్తిగత విభేదాలు, బెదిరింపులు కారణంగా నిందితుడు పథకం ప్రకారం మృతురాలిని తలపై కర్రతో మోది, ఈ నేరానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు గణేష్ నుంచి ముఖ్యమైన భౌతిక ఆధారాలు స్వాధీనం చేసుకుని, కేసును మరింత బలపరిచినట్లు పోలీసులు చెప్పారు. హత్య కేసును త్వరితగతిన ఛేదించినందుకు పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావును, జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరరావును, బుట్టాయగూడెం ఎస్ఐ డి దుర్గా మహేశ్వరరావును, సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

## గుండెపోటుతో హెూంగార్డు మృతి



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని పోతవరప్పాడు గ్రామానికి చెందిన పోతర్లంక యేసు శనివారం ఉదయం విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్లో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. వివాద రహితుడుగా గత 21 సంవత్సరాలుగా ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా సేవలందిస్తున్న యేసు మృతదేహాన్ని శనివారం సాయంత్రం స్వగ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్, స్టేషన్ సిబ్బంది, సర్పంచ్ తోటకూర సాంబయ్య, పాస్టర్ పాల్ రమేష్తో పాటు గ్రామ పెద్దలు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి వారి కృప, కటాక్షాలు ఏలూరు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏలూరు ఆర్ఆర్ పేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి ప్రత్యేక పూజలు చేసి,ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం ఆలయ చుట్టూ ప్రదిక్షణలు చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శుభముహూర్తాన ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు బ్రహ్మోత్సవాలను ప్రారంభించగా... భక్తుల గోవిందనామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.ఆలయ ప్రధానార్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాసా రామానుజాచార్యులు, వేద పండితులు యనమండ్ర రవిప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి కృప,కటాక్షాలు పొందాలని కోరారు.వేంకటేశ్వరస్వామి వారి దయతో ఏలూరు నియోజవకవర్గం అభివృద్ధిపథంలో ముందుకెళ్తోందని,,,రానున్న రోజుల్లో కూడా ఆయన దయ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ జనవరి 17వ తేదీ వరకు జరిగే త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని,ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ఆలయ ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాసరావు,నంగులూరి సత్యనారాయణ, సువ్వాడ పద్మావతి,గోకా నెహ్రూ బాబు, చౌటుపల్లి తులసి, బొత్స మధు,కందుకూరి వెంకట సీతారామాంజనేయ శర్మ,ఆలయ మాజీ చైర్మన్ కొంపల్లి తాయారు, కే కృష్ణమాచార్యులు, ఆలయ ఈఓ నల్లూరి సతీష్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ పిల్లారిశెట్టి సంధ్యా సురేష్ నాయకులు సిగిరెడ్డి చిరంజీవి,కమ్మ శివరామకృష్ణ, సంబంగి జగదీష్ పాల్గొన్నారు.

## జనవరి నెల పెన్షన్లు డిసెంబర్, 31వ తేదీనే పంపిణీ

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపించను పథకము ఫించన్లు పంపిణీ ప్రభుత్వ ఆదేశంల ప్రకారం నూతన సంవత్సరం కారణంగా 1 వ తేది జనవరి, 2026 పంపిణి చేయవలసిన పెన్షన్లు ను ది. 31.12.2025 వ తేదీన ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ భరోసాపించను పథకము జనవరి,2026 నెల పింఛను చెల్లింపులు 31.12.2025 ఉదయం 7.00 గంటలకు ప్రారంభం అవుతుందని, ఏలూరు జిల్లా లో జనవరి, 2026 నెలలో 2,59,151 మంది ఫించన్ దారులకు 113.68 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో ఫించన్ లు పంపిణీ 31 వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనటం జరిగిందని, అనివార్య కారణం చేత 31 వ తేదీన తీసుకోని వారికి 2 వ తేదీ న పంపిణీ చేయబడుతుందన్నారు. జిల్లా లో 5039 మంది సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీకి ఏర్పాటులు చేయడమైనదని, సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7.00 గంటల నుండి పింఛను పంపిణి జరిగే విధముగా చర్యలు తిసుకోనవలసినదిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బంది ద్వారా ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజును ఆదేశించారు.

## కొమ్మిన నరేష్కు శ్రద్ధాంజలి ఘటించిన వైఎస్ఆర్సిపి కన్వీనర్ విజయరాజు



ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

గుంటుపల్లి గ్రామ పంచాయతీ లో ఇటీవల చెరువు లో పడి ప్రమాదావశాత్తు మరణించిన వైసీపీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్ దశ దిన కార్యక్రమం లో పాల్గొని నివాళులు అర్పించిన చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు, జిల్లా యువజన అధ్యక్షులు కామిరెడ్డి నాని,ఈ కార్యక్రమం లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు,తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవి కుమార్, చింతలపూడి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు, కామవరపుకోట టౌన్ మాజీ ప్రెసిడెంట్ నానాది సాగర్,వైసీపీ మండల ఉపాధ్య క్షులు తమ్మిశెట్టి ,,మండల యస్సి సెల్ అధ్యక్షు లు సిరిశెట్టి సిద్దిరాజు,సూర్య ప్రకాశరావు, మండల వాలంటీర్ సంఘం అధ్యక్షులు వనం గోపి, సీనియర్ యూత్ నాయకులు గుమ్మడి శ్రీను, గుంటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చావా శ్రీనివాసరావు ,పార్టీ సీనియర్ నాయకులు మోరంపూడి సత్యనారాయణ, ప్రసాద్, సీతారామాయ్య వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగుల నియంత్రణపై జాగ్రత్తలు తప్పనిసరి

-వ్యవసాయాధికారులు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కృష్ణవరం గ్రామంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉషా కుమారి మాట్లాడుతూ కాండం తొలుచు పురుగుల ఉధృతి నివారణకు తొలి దశలో ఎకరానికి ఒక లీటరు వేపనూనెను పిచికారీ చేయాలని, అవసరాన్ని బట్టి అనుమతించిన పురుగుమందులను వినియోగించాలని సూచించారు. పంటను తరచుగా పరిశీలిస్తూ సమయానికి చర్యలు తీసుకుంటే నష్టం తప్పించుకోవచ్చని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి జె. భవాని వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు శివాజీతో పాటు రైతులు పాల్గొన్నారు.

# నేడు దత్తత గ్రామం పీఎం లంకలో నిర్మలా సీతారామన్ పర్యటన

- సీఎస్ఆర్ నిధుల ఆలంబనతో అభివృద్ధిలో అగ్రగామిగా పీఎం లంక
- జనవరి నాటికి కోత నిరోధక కట్ట పనుల పూర్తి : కలెక్టర్ నాగరాణి

ప్రజా భూమి ప్రతినిధి -భీమవరం

పశ్చిమ గోదావరి జిల్లా పెదమైనవానిలంక (పీఎం లంక) గ్రామం సమగ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరే కేంద్ర మంత్రి, ఉదయం 11 గంటలకు పీఎం లంకలోని డిజిటల్ బిల్డింగ్కు చేరుకుని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సియెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డ్రోన్లు, కృత్రిమ మేధస్సు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, 'వికసిత్ భారత్ - డిజిటల్ ఇండియా' థీమ్పై రూపొందించిన చిత్రాలను పరిశీలిస్తారు. ఈ సందర్భంగా గేమ్ హబ్ / గేమ్ ఫౌండేషన్, ఎగ్జిమ్ బ్యాంక్లతో ఎంఓయూల సంతక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు.కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జీవనోపాధి చెక్కుల పంపిణీ జరగనుందని చదలవాడ తెలిపారు. అలాగే "వికసిత్ భారత్ - డిజిటల్ ఇండియా" అంశంపై విద్యార్థుల చిత్రలేఖన పోటీలు, "వందే మాతరం" అంశంపై గాన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం , అనంతరం డెలాయిట్ ఆధ్వర్యంలో నిర్మించిన గేబియన్ వాల్ నిర్మాణాన్ని కేంద్ర



మంత్రి పరిశీలిస్తారు. నరసాపురంలో భోజన విరామం అనంతరం కవితమ్ దేవాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవాడకు తిరిగి వెళ్తారని కలెక్టర్ వివరించారు.

పీఎం లంక గ్రామాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దత్తత తీసుకోవడం ద్వారా గ్రామ అభివృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేద మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం పడవలు, వేట జాలాలు, త్రిచక్ర వాహనాలు, ఐస్ బాక్స్లతో కూడిన మోపెడ్లను అందిస్తూ రూ.50 లక్షల విలువైన సహకారం అందించడం ప్రశంసనీయమని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జడ్పీ హైస్కూల్ మౌలిక వసతుల అభివృద్ధికి భవన రంగుల పనులు, బెంచీలు, ఫర్నిచర్, సైన్స్ ల్యాబ్ పరికరాలు, కంప్యూటర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం అందించడంతో పాటు డిజిటల్ కమ్యూనిటీ భవన్ అభివృద్ధికి తోడ్పడి రూ.21.86 లక్షల సీఎస్ఆర్ సహాయం అందించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాబార్డ్ సంస్థ మత్స్యకార కుటుంబాల ఆర్థిక స్థిరత్వం కోసం పడవలు, వేట జాలాలు, వాహనాలను అందిస్తూ రూ.26.50 లక్షల సహాయం చేయడం గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ఎగ్జిమ్ బ్యాంక్ మహిళా సాధికారత లక్ష్యంగా లేస్ తయారీ, కుట్టు నైపుణ్యాలు, జుకీ మెషిన్ ఆపరేషన్, నిర్వహణపై శిక్షణ కార్యక్రమాలను రూ.35.77 లక్షల వ్యయంతో నిర్వహించడం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరిస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

పీఎం లంక గ్రామ దీర్ఘకాల భద్రత దృష్ట్యా సముద్ర తీరం కోతను నివారించేందుకు 1,000 మీటర్ల పొడవైన కోత నిరోధక కట్ట (యాంటీ-ఎరోషన్ ఎంబాంక్మెంట్) నిర్మాణ ప్రాజెక్టును రూ.13.72 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పర్యవేక్షణకు డెలాయిట్ టచ్ తోహ్మట్సు ఇండియాను నియమించగా, జలవనరుల శాఖ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు సుమారు 55 శాతం పూర్తయ్యాయని, కొంత ఆలస్యం జరిగినప్పటికీ 2026 జనవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా వేగంగా సాగుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు.

విభిన్న కార్యక్రమాల అమలు ద్వారా పీఎం లంక గ్రామం స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, విద్య, డిజిటల్ సదుపాయాలతో సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటోందని నాగరాణి తెలిపారు. ఈ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రికి, సీఎస్ఆర్ సహకారం అందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, ఎగ్జిమ్ బ్యాంక్ ప్రతినిధులకు, అలాగే నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న అధికారులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపేలా సమిష్టి కృషితో ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 

ఆదివారం 28, డిసెంబర్ 2025

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక నేర సమీక్ష సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అధ్యక్షతన వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని కొత్తపేట, రామచంద్రపురం మరియు అమలాపురం సబ్ డివిజన్లకు చెందిన డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు తీరును సమీక్షించి, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి తగు సూచనలు చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో ఇళ్ల వద్ద దొంగతనాలు జరగకుండా పోలీసుల గస్తీని పెంచాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా సంక్రాంతి పేరుతో నిర్వహించే కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పాత కేసులు మరియు పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పండుగ సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ రాహుల్ మీనా కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపు రం డిఎస్పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్ మరియు కొత్తపేట డిఎస్పి సుంకర మురళి కృష్ణ మరి యు రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ మరియు డిసిఆర్బి సిఐ మురళీకృష్ణ మరియు ఎ ఆర్ డి ఎస్ పి సుబ్బరాజు మరియు ఏ ఆర్ ఆర్ ఐ కోటేశ్వరరావు మరియు ఏ ఆర్ ఆర్ ఐ బ్రహ్మానందం మరియు జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్స్ అందరు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఎం నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన బొడ్డు రామకృష్ణను సీపీఎం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మండలంలో శాంతి,భద్రత లకు విఘాతం మాదకద్రవ్యాలు గంజాయి లాంటి కార్యక్రమాలు కొనసాగించే వారిపై ఉక్కు పాదం మోపాలని అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కు పాదం మోపి ప్రజలను సురక్షితంగా ఉండేలా చూడాలని కోరారు,ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, అబూబొర్రయ్య మడకం నాగమణి,కర్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన పోలవరం నిర్వాసితులు

- పోలవరం నిర్వాసితులను అన్యాయం చేసిన అధికారులు..
- పోలవరం నిర్వాసితుల జాబితా నుండి పేర్లు తొలగించిన అధికారులు.
- అనర్హులను అర్హుల జాబితాలో చేర్చి చేతివాటం చూపించిన అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని టేకుబాక పంచాయతీ పరిధిలో గల టేకుబాకా గ్రామానికి ఆర్ అండ్ ఆర్ జాబితాని విడుదల చేయడం జరిగింది అందులో కొన్ని పేర్లు తొలగించి కొత్తవారిని అందులో చేర్చినారు అని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బయటాయించి రోడ్ ఎక్కిన నిర్వాసితులు, వివరాల్లోకి వెళితే టేకుబాక పోలవరం నిర్వాసితుల మొత్తం 172 మంది ఉండగా అందులో ఎనిమిది మంది మృతి చెందారు అర్హులుగా 164 మందిని కేటాయించగా 60 మందిని అనర్హులుగా చూపిస్తూ రెండు గ్రామసభలు నిర్వహించి చింతూరు ఐటీడీఏ పీవో జాయింట్ కలెక్టర్,ఎస్ డి సి, తాసిల్దార్ సమక్షంలో పేర్లు చదివి వినిపించారు నేడు అర్హుల జాబితా నుండి 24 మందిని తొలగించి అనర్హులు జాబితాలో చేర్చడం ఇక్కడ ఒక చిన్న మెలక ఉంది అనర్హులు జాబితాలో ఉన్న 24 మందిని అర్హుల జాబితాలో చేర్చడం జరిగింది అందులోనూ అక్కడ ఆధార్ కార్డు కూడా లేని వ్యక్తులు అసలు గ్రామంలో నివసించిన వ్యక్తులు తెలంగాణ ఆధార్ కార్డు ఉన్నవారు ఈ గ్రామానికి సంబంధం లేని వారు విదేశాల్లో ఉన్నవారు పేర్లు అర్హుల జాబితాలోకి రావడంతో ఆ ఊరి ప్రజలు స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి రాగా తాసిల్దార్ సెలవు పెట్టారని తెలుసుకొని మాకు ఎవరైనా అధికారి వచ్చి సమాధానం చెప్పే వరకు మేము ఇక్కడ నుండి వెళ్ళమంటూ రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు ఇది తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రామకృష్ణ రోడ్ ఎక్కిన నిర్వాసితుల దగ్గరికి వచ్చి వారికి నచ్చచెప్పిన తరువాత నిర్వాసితులు ధర్నాను విరమించుకున్నారు.

## నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని

# డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1, 2026న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను డిసెంబర్ 31, 2025 బుధవారం ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు దీనికి సంబంధించిన నిధులు రూ. 101.68 కోట్లు, సొమ్ము ప్రభుత్వం విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు,మున్సిపల్ కమిషనర్లు డిసెంబర్ 30, 2025న అవసరమైన నగదు ఉపసంహరణకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి పంపిణీ జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు తగిన ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కోరారు.పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యతను సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు.

## స్క్రబ్ టైఫిస్ వైరస్ వ్యాధిపై భయపడవలసిన అవసరం లేదు



ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి

స్క్రబ్ టైఫిస్ వైరస్ వ్యాధిపై ప్రజలు భయపడవలసిన అవసరం లేదని కొత్తపల్లి పిహెచ్సి వైద్యురాలు సిహెచ్ సుష్మ శనివారం తెలిపారు.మండలంలో రోజుల క్రితం అమీనాబాద్ గ్రామంలో పాజిటివ్ ఒకరికి వచ్చిందని,తరువాత ఉప్పాడ అనంతలక్ష్మి కాలనీలో స్క్రబ్ టైఫిస్ వైరస్ వ్యాధి మరొకరికి వ్యాపించిందని తెలిపారు.ఇద్దరూ ఆరోగ్యపరంగానే ఉన్నారని ఆమె తెలిపారు.వైరస్ సోకినవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భయపడ వలసిన అవసరం లేదని అన్నారు. నల్లులా ఉండే ఒక పురుగు కుట్ట డం వలన ఈవ్యాధి వ్యాపిస్తుం దని ఆమె తెలియజేశారు.ఎవరి కైనా జ్వరం ఉన్నట్లయితే ఆర్ఎం పీ వైద్యుల దగ్గర కాకుండా ప్రభు త్వ ఆసుపత్రులకు వచ్చి చికిత్స పొందాలని తెలిపారు.పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాలలో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలియజేశారు.ప్రజలు కూడా పరి సర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.

# 2029లోనూ ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గడిచిన 18 నెలల కాలం, గత ప్రభుత్వ హయంలో జరిగిన అరాచకాలు, అన్యాయాలను సరిదిద్దడానికే సరిపోయిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. 2029లో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగు దేశం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ముత్యాల బాబ్జి, మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన రెడ్డి శ్రీనివాస్‌తో పాటు వివిధ పదవులు పొందిన నేతలను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా రాష్ట్రంలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రస్తుతం వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన అన్యాయాలు, అరాచకాలకు ఎదురునిలిచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. వారందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పుష్కరాల నేపథ్యంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపడుతోందన్నారు. మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయని, పలివెల ఆలయంలో రాజగోపుర నిర్మాణానికి, బిల్లకుర్రు శివాలయ నిర్మాణానికి రూ.1 కోటి నిధులు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి సాధ్యమైనంత మేర భారీగా అందిస్తున్నామని చెప్పారు. కొత్తపేటలో రెండు మూడు నెలల్లో సబ్‌స్టేషన్ ప్రారంభానికి పనులు వేగంగా జరుగుతున్నాయని, యూరియా కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సామాజిక సంక్షేమ చర్యల్లో భాగంగా పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున ఒకేసారి రూ.60 వేలు అందించామని తెలిపారు. ఎంఎస్ఎంఈ సదస్సులు నిర్వహించామని, డ్వాక్రా మహిళలు, యువత స్వయం ఉపాధి అవకాశాలపై ఆలోచిస్తే సబ్సిడీ రుణాలు అందేలా అవగాహన కోసం రావులపాలెంలో కార్యాలయం ఏర్పాటు చేశామని చెప్పారు. నియోజకవర్గ కేంద్రం కొత్తపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, డీఎల్‌డీవో కార్యాలయాన్ని వాడపాలెం సచివాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే డివిజనల్ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. 'సూపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో విశేషంగా కష్టపడిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసినట్లు చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు గెలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని, అప్పుడు స్థానిక నాయకులతో పాటు ఎమ్మెల్యే, ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన జనసైనికులు



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న బొడ్డు రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు కలిశారు, ఆయనని శాలువాతో సన్మానించి స్వీట్స్ ఇచ్చి స్వాగతం పలికారు, అనంతరం స్థానిక జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పోలవరం నిర్వశితులకు ప్యాకేజి విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని, ఈ మండలం లో సామరస్యంగా నిర్వశితులకు న్యాయం జరిగేలా,చూడాలని అన్నారు. అలాగే మండల వైస్ ప్రెసిడెంట్ బద్రి మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో మీ అవసరం ఇక్కడ ఉన్న ప్రజానీకానికి చాలా ఉంది అన్నారు. దానికి ఆయన స్పందిస్తూ కచ్చితంగా వరదల సమయంలో, ఆర్ అండ్ ఆర్ విషయాలలో గొడవలకి తావులేకుండా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అలాగే రాత్రి వేళ్లలో ద్విచక్ర వాహనలు అతి వేగంగా వెళ్తున్నారని, వారు ప్రమాదంలో పడటమే కాక రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పెడతారని ఈ సందర్భంగా ఆయన బైకర్స్ నడిపే వారిని హెచ్చరించాలి అని వారు తెలియజేసినరు,ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్,పవన్, రాంబాబు,చంద్రమౌళి,తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ర్యాలిలోని జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని దర్శించిన ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట




ఆత్రేయపురం - మండలంలోని ర్యాలి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానాన్ని శ్రీ వాసవి పెనుగొండ క్షేత్ర పీఠాధిపతీశ్వరులు ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామీజీ) శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీకి ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి దర్శనం చేసుకున్న స్వామీజీ కి ఆశీర్వచనం చేశారు. ఆలయ సంప్రదాయానుసారం శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీని సత్కరించినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆత్రేయపురం మండలంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆత్రేయపురం-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్) లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆత్రేయపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని గ్రామాలలో మొత్తం 537 పనులకు గాను రూ.11,34,77,116 ఖర్చు చేయబడినట్లు వెల్లడించారు. ఈ పనులపై సామాజిక తనిఖీని డిసెంబరు 29, 2025 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. సామాజిక తనిఖీ నిర్వహణకు ముందు భాగంగా డిసెంబరు 27న మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ఆత్రేయపురం సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షత వహించారు. సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ అదనపు కార్యక్రమ అధికారి సి. హెచ్. విజయ రెడ్డి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు. సామాజిక తనిఖీ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

# కొత్తపేటలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమాన్ని శనివారం కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామంలోని క్రాంతి భారతీ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఐజీపీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్, ఎస్పీ కె.ఎం. మహేశ్వరరాజు, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఈగల్ ఇన్‌చార్జి ఇన్స్పెక్టర్ పి.వి. సూర్యమోహన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్స్, ఈగల్ సెల్ విధులు, పనితీరుపై వివరించారు. డ్రగ్స్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై పడే తీవ్ర ప్రభావాలు, నేరచరిత్రపై వచ్చే పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసుల్లో ఇరుక్కుంటే ఎదురయ్యే శిక్షలు, భవిష్యత్తుపై పడే ప్రభావాలను స్పష్టంగా వివరించారు. మత్తు పదార్థాల వల్ల కుటుంబం, సమాజం ఎలా నష్టపోతాయో వివరించారు. గంజాయి సంబంధిత అక్రమ రవాణా, కదలికలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.



ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఈగల్ ఇన్‌చార్జి ఇన్స్పెక్టర్ పి.వి. సూర్యమోహన్, ఆర్ఎస్ఐ బి. నరేష్ కుమార్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రవర్తనలో మార్పు రావాలి

**–ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
క్షణికావేశంలో చేసిన తప్పులకు కారాగారాలకు వచ్చిన రిమాండ్ ఖైదీల ప్రవర్తనలో మార్పు రావాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలతో ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, ఎలాంటి కేసులు నమోదయ్యాయి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపకారాగారంలో సౌకర్యాలు, భోజనం తదితర అంశాలపై కూడా చర్చించారు. అనంతరం ఏడీజే మాట్లాడుతూ, తప్పులు చేసి జైళ్లకు రావడం వల్ల అటు కుటుంబాల గౌరవ మర్యాదలు దెబ్బ తినడంతో పాటు ఇటు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్నారు. పలువురు నిందితులు బెయిల్ మంజూరైనా జామీనుదారులను ఏర్పాటు చేసుకోలేకపోవడం వల్ల బయటకు వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. ప్రవర్తన మార్చుకుని జీవితంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఖైదీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అలాంటివారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. చేసిన తప్పులనే మళ్లీ చేసి జైలుకు వస్తే అనేక ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలి

**-ఆరో వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశయాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈరమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో నూతన రహదారులు, మురికి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధి కోసం రూ.92.50 కోట్లు ఇటీవల విడుదల చేయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో ఎస్.డి.జి.ఎస్ కళాశాల పాత గేటు సమీపంలో నూతన రహదారి, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో రహదారులు, మురికి కాలువలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇక ముందు వాహనదారులకు, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలియజేశారు. త్వరలోనే హిందూపురం అభివృద్ధి దిశగా వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మైనార్టీ కమీషన్ డైరెక్టర్ షఫీవుల్లా, టీడీపీ సీనియర్ నాయకులు అమరనాథ్, భాస్కర్, డైమండ్ బాబా, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్, తిరుపతయ్య, అజ్మతుల్లా, అశ్వర్థ నారాయణ, షబ్బీర్, డి.ఈ.ఈ వాణి, ఏ.ఈ. లు రాజేంద్ర, ధీరజ్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**–కేంద్ర రైల్వే మంత్రికి విన్నవించిన జలసాధన సమితి నాయకులు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
కరువు, తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అనాదిగా ఇబ్బందులకు గురవుతున్న రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించాలని శనివారం ఇక్కడికి విచ్చేసిన రైల్వే సహాయ శాఖ మంత్రి సోమన్నకు జలసాధన సమితి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రితో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రాయలసీమ నీటి ప్రాజెక్టులకు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి తోడు పెన్నా నది పునరుజ్జీవనానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, తీవ్ర కరువు ప్రాంతమైన రాయలసీమ అభివృద్ధికి "రాయలసీమ అభివృద్ధి మండలి" ఏర్పాటుచేసి రాయలసీమ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, ఓపిడిఆర్ నాయకులు ఎం. శ్రీనివాసులు, జలసాధన సమితి నాయకులు దాసరి హరి, పర్యావరణ పరిరక్షణ నాయకులు చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

**-ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి
ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యాలకు చుట్టాలుగా కార్మిక చట్టాలు

- **చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు సిద్ధం కావాలి**
- **హిందూపురంలో జీపు జాత ప్రారంభంలో సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్ పిలుపు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
కార్మిక సంఘాల అధ్వర్యంలో ఎంతో మంది కార్మికులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చట్టాలను యాజమాన్యలకు చుట్టాలుగా మార్చుతున్నారని, కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్ పిలుపునిచ్చారు. ఈ నెల 31 నుండి వచ్చే నెల 4 వరకు విశాఖలో జరిగే సిఐటియూ అఖిల భారత మహాసభ, 4న ర్యాలీ, బహిరంగ సభ జయప్రదం కోసం జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రచార జాతా చేపట్టారు. జాతాను శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఇందిరమ్మ సర్కిల్ వద్ద జి. ఓబుల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ లేనంతగా కార్మిక వర్గం తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటోందని, కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పూర్తిగా హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించ పోగా కొత్త సమస్యలు తెస్తున్నాయన్నారు. కార్మిక ఉద్యమాలను అణచాలని చూస్తున్నాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల ఆస్తులు వంద రెట్లు పెరుగుతున్నాయని, అసమానతలు, పేదరికం ఎన్నడూ లేని స్థాయికి చేరాయని, కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని విమర్శించారు. ఈ విధానాలకు ప్రత్యామ్నా యాలను సిఐటియూ జాతీయ మహాసభలో రూపొందిస్తారని చెప్పారు. సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రా మిరెడ్డి, సిఐటియూ పట్టణ కన్వీనర్ రాము మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకూ పోరాడుతామన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ సహా అన్ని ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతూ కార్మిక వర్గాన్ని రోడ్ల పైకు లాగుతోందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్ల పేరుతో కాలరాస్తున్నారన్నారు. సకల సంపదలను సృష్టించేది కార్మికవర్గం ఒక్కటేనని, అయినా వీరు పాలకులకు పట్టడం లేదని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటంలో భాగంగా జరిగే సిఐటియూ జాతీయ మహాసభ జయప్రదానికి కార్మికవర్గమంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం హిందూపురంలో ప్రారంభమైన జీపు జాత లేపాక్షి, చిలమత్తూరు, పెనుకొండ, మడకశిర నియోజకవర్గంలో పలు మండలాల్లో ప్రచారం నిర్వహించి పరిగి మండల కేంద్రంలో ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు అంగన్వాడి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటిక భూమి కబ్జా

**- ఎస్.డి.జి.ఎస్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూ స్మశాన వాటికను కబ్జా చేసిన పట్టణం లోని ఎస్.డి.జి.ఎస్ కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని శనివారం ప్రజాసంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు ఎస్. నారాయణ, జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజు, వెంకటేశులు, శివశంకరప్ప, ఇమ్మానియేల్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలోని శ్రీకంఠాపురం గ్రామ పొలంలో సంబంధిత కళాశాల పక్కన ఉన్న హిందూ స్మశాన వాటికకు సంబంధించిన సర్వేనెంబర్308-4, 308-5, 308-6 మొత్తం ఆరు ఎకరాల 92 సెంట్లు 1965 రెవెన్యూ అధికారులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే 6-92 సెంట్లు గాను స్మశానానికి ఎకరా 10 సెంట్లు మాత్రమే మిగిల్చి 5 ఎకరాల 82 సెంట్లు భూమిని ఎస్.డి.జి.ఎస్ కళాశాల యాజమాన్యం మొత్తం కబ్జా చేసిందని ఆరోపించారు. దీనిపై ఒక వ్యక్తి హైకోర్టును లోకాయుక్తలో న్యాయస్థానంలో పోరాడుతున్నారని, ఆ వ్యక్తి పైన లేనిపోని అబాండాలు వేస్తూ ఆ వ్యక్తిని అక్కడ నుండి పంపించి మొత్తం స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆ వ్యక్తి మంచి హృదయంతో సొంత నిధులతో స్మశాన వాటికలో బోరు వేయించి మోటర్ బిగించి విద్యుత్ కలెక్షన్ కూడా ఇప్పించారని, అటువంటి వ్యక్తిని అభినందించాల్సింది పోయి అతనిపై లేనిపోని నిందలు వేస్తూ అతన్ని ఖాళీ చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అధికారులకు తప్పుడు సంకేతాలు ఇచ్చి కబ్జాదారులకు కాపాడుతున్న అధికారుల పాత్ర కూడా ఇందులో ఉందన్నారు. అధికారులు స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా కాపాడే వ్యక్తి పైనే చర్యలు తీసుకోవడానికి పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని ప్రజాసంఘాల ఐక్యవేదికగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కబ్జాదారులపై ఇప్పటివరకు అధికారులు నోరు మెదపకపోవడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. వెంటనే సంబంధిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని హిందూ స్మశాన వాటికను పరిరక్షించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మండల పూజ -అన్నదానానికి రమానందన్ రూ.లక్ష వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే దేవాలయంలో సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా దేవాలయంలోని మూలవిరాట్ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అలంకరణ చేశారు. అలాగే గణపతి పూజ, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, అలంకరణ సేవ, మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, అన్నదాన కమిటీ అధ్యక్షులు డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద అన్నదానం కోసం లక్ష రూపాయలు వితరణ చేశారని పేర్కొన్నారు. అదే విధంగా అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు, చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు భక్తిపారవస్యంతో చేసిన భజనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నంబూరి శంకర్, గురుస్వామి రవి ఠాగూర్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్ర మోహన్ యాదవ్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, టీడీపీ నాయకులు దుర్గా నాని, ఎన్.బి.కె. రాజు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం : వందే భారత్ రైలు ప్రారంభంలో మంత్రి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తామని కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి సోమన్న పేర్కొన్నారు. యశ్వంతపురం - కాచిగూడ మధ్య తిరిగే వందే భారత్ రైలును హిందూపురం స్టాపింగ్ ఇస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం హిందూపురం రైల్వే స్టేషన్ లో స్థానిక ఎంపీ పార్థసారథి తో కలిసి మంత్రి సోమన్న జెండా ఊపి రైలును ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వందే భారత్ రైలు హిందూపురం రైల్వే స్టేషన్ లో స్టాపింగ్ ఇవ్వడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రూ.886 కోట్లు రైల్వే నిధులు సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కు రూ.9470 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మార్గాల నిర్మాణం, 717 ఆర్ఓబి లు, ఆర్ యుబిల నిర్మాణం పూర్తయినట్లు బెంగళూరు నుంచి హిందూపురం మీదుగా పుట్టపర్తి కి ఒకటి, ధర్మవరం కు మరొకటి రద్దుచేసి, ఒక రైలును అనంతపురం వరకు పొడిగించడంతో ఇబ్బందిగా మారిందని మూడు రోజులే నడుస్తున్నదని, దీనివల్ల విజయవాడకు వెళ్లడానికి ఈ ప్రాంత ప్రజలు



మంజూరు చేశారని, 2024-25 ఆర్థిక రాష్ట్రవ్యాప్తంగా 1560 కిలోమీటర్ల నూతన రైల్వే వెల్లడించారు. ఇదే సందర్భంగా విలేకరులు రెండు రైళ్లు నడుస్తుంటే ఇందులో ఒక రైలులో తెలిపారు. కొండవీడు ఎక్స్ ప్రెస్ రైలు వారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటితో పాటు హిందూపురం రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ అంశాలపై మంత్రి పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. ఈ అంశంపై మంత్రి పార్థసారథి హిందూపురం రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలతో పాటు కొండవీడు ఎక్స్ ప్రెస్ రైలును వారంలో ఏడు రోజులు నడిపే విధంగా, ధర్మవరం- విజయవాడ మధ్య తిరిగి మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ రైలు హిందూపురం వరకు పొడిగించాలని, పెనుకొండ రైల్వే స్టేషన్ లో బసవ, కుర్ల ఎక్స్ ప్రెస్ రైళ్లను స్టాపింగ్ ఇవ్వాలని మంత్రిని కోరి వినతిని అందించారు. ఈ సందర్భంగా మంత్రి సోమన్నను స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, బాలకృష్ణ పిఏ బాలాజీ, టిడిపి నాయకులు, ఏ.డి.ఆర్.ఎం ప్రవీణ్, సీనియర్ డిఎన్ కోఆర్డినేషన్ రాజీవ్ శర్మ, సీనియర్ డిసిఎం కృష్ణ చైతన్య, డి ఈ ఈ ఎన్ హరిత గుప్తా తోపాటు రైల్వే అధికారులు, స్థానిక స్టేషన్ మాస్టర్ రామచంద్రనాయక్, అధికారులు సోమప్ప, కిరణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల సాధనకు వయస్సు అడ్డుకాదు -ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
క్రీడలను అభ్యసనం చేయడానికి ఒక వయసు ఏమాత్రం అడ్డు కాదని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయ సమీపంలో టెన్నిస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెన్నిస్ ప్రపంచవ్యాప్తంగా ఆడే ఒక ప్రసిద్ధ క్రీడగా పేర్కొన్నారు. ప్రతిరోజూ టెన్నిస్ ఆట ఆడటం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, ఎముకల బలం, గుండె ఆరోగ్యం మెరుగుపడతాయని తెలిపారు. దీనికి తోడు బ్యాలెన్స్ పెరుగుతుందని, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ఇది పూర్తి శరీర వ్యాయామం, కేలరీలను తగ్గిస్తుందన్నారు. దీనికి తోడు క్రమం తప్పకుండా క్రీడలను అభ్యసనం చేయడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుందని, క్రీడల సాధనకు వయసు తారతమ్యం ఉండదన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు నెట్టప్ప, రాజ్యలక్ష్మీ మోహన్, విజయ్ కుమార్, కొండారెడ్డి, నగేష్, నరసింహ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మైనార్టీ కమీషన్ డైరెక్టర్ షఫీవుల్లా, టీడీపీ నాయకులు అమరనాథ్ , భాస్కర్ (బాచి), డైమండ్ బాబా, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక ఉపాధ్యాయురాలికి సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ముద్దిరెడ్డిపల్లి సౌత్ పాఠశాలలో శనివారం సృజనాత్మక ఉపాధ్యాయురాలు సవితను మండల విద్యా శాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మి ఘనంగా సన్మానించారు. "బడి విలువల బడి కావాలి" పేరిట ఉపాధ్యాయురాలు సవిత విద్యార్థులకు వినూత్నంగా విద్యాబోధన సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ బడి విలువల బడి కావాలి అని ఆకాంక్షించారు. ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ హావాభావాలను భావవ్యక్తీకరణను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు కథల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, అందులో ఉన్న విలువలను ఆచరించాలని తెలిపారు. పిల్లల భావ వికాసం, భావవ్యక్తీకరణ పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా షి రోస్ పుస్తక ప్రదానం ద్వారా ఆమెకు ఘనంగా సృజనాత్మక టీచరుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
ఆదివారం 28 డిసెంబర్ 2025

# కూటమి ప్రభుత్వం పేదలకు కొండంత అండ

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పులివెందుల నియోజకవర్గ ఇన్-ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) అన్నారు.శనివారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో 58 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 31,85,203 (ముప్పై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల మూడు రూపాయ లు) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడునాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తోందని ఆయన అన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న 58 మంది నిరుపేద లకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి నిధులను విడుదల చేయడం గొప్ప విశేషం అన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దరఖాస్తులను సైతం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి, బాధితులకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నామని ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## ఆర్థిక బిల్లును ఉపసంహారించుకోవాలి

### -ఎస్టీయు జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

2004 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా సిపిఎస్ ను వ్యతిరేకిస్తూ రెండున్నర దశాబ్దాలు ఎన్నో ఉద్యమాలు ఉద్యోగులు చేస్తున్నారు. అయితే పులి మీద పుట్రల ఆర్థిక బిల్లు 2025 ద్వారా 2026 సంవత్సరం తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మాత్రమే వేతన సవరణ కమిటీ సిఫారసును అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది .అంటే అంతకుముందు రిటైర్ అయిన అందరికీ వేతన సంవత్సర ప్రయోజనాలు కానీ డిఏ పెంపుదలగాని ఈ చట్టం ప్రకారం ఉండవు. దీనివల్ల పెన్షన్లు మార్పు లేకుండా వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులతో జీవితాన్ని గడిపే పరిస్థితులు దాపురిస్తాయని యస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం తెలిపారు .ఎందుకంటే 1977 మంది రిటైర్ అయిన వారు చాలా ఆర్థిక దుర్భర పరిస్థితుల్లో వృద్ధాప్యాన్ని గడిపారు .ఆ సమయంలో డి.ఎస్ నకార సుప్రీంకోర్టులో ప్రజా వాజ్యం వేశారు .దీనిపై 1982 డిసెంబర్ 17న చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం పెన్షన్ అనేది ఒక హక్కు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రిటైర్ అయిన వారికి డి ఏ చెల్లించాలి .ఆరోగ్య సదుపాయాలు కల్పించాలి. మరణ పరిహారం కూడా చెల్లించాలని నొక్కి వక్కాణించింది. మరి అదే స్ఫూర్తితో రాజ్యాంగబద్ధమైన పెన్షన్ హక్కును కాపాడుకోవాలంటే రాబోయే రోజుల్లో పెన్షన్ దారులు కూడా సిపిఎస్ ఉద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి వలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి పెన్షన్ దారుల యొక్క హక్కులను కాపాడాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

## నలుగురు బి.ఎల్.ఓ.లపై సస్పె న్షన్ వేటు

### -జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



ప్రజా భూమి, కడప సిటీ :

శనివారం విధి నిర్వహణలో అ లసత్వం వహించిన నలుగురు బి.ఎల్.ఓ.లను సస్పెండ్ చేసి నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో తెలిపా రు. భారత ఎన్నికల సంఘం ని ర్వహించే ఓటర్ల జాబితాల ప్ర త్యేక తనిఖీ,నవీకరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న సర్వేలో విధుల్లో తీవ్ర అలసత్వం వహించినం దుకు గాను కమలాపురం ని యోజకవర్గం పరిధిలోని సి. కె దిన్నె మండలం తాడిగాట్ల గ్రా మ సచివాలయంలో పంచా యతీ సెక్రెటరీగా చేస్తున్న ఎన్. శాంతమ్మ, వల్లూరు మండలం టి.జి.పల్లె గ్రామ సచివాలయం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎల్ మారుతీ, వీరపునాయుని పల్లె మండలంలోని అలిదెన గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ ఎ డ్యుకేషన్ అసిస్టెంట్ సి.శివమ హేశ్వర్ రెడ్డి,ఎన్.పాలగిరి గ్రా మ సచివాలయంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జి.ము రళి కృష్ణలను సస్పెండ్ చేస్తూ ఆయన శుక్రవారం సాయంత్రం ఆర్డర్ కాపీలను జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితాల ప్రత్యే క తనిఖీ,నవీకరణలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వీ ధుల్లో విఫలం కావడం, నిర్దేశిం చిన లక్ష్యాన్ని పూర్తి చేయలేక పోవడం,అలసత్వం వంటి కా రణాలతో వారిని విధుల నుం డి తొలగించడమైనదన్నారు.ఎ వరైనా,ఎంతటి వారైనా విధు లు,బాధ్యతల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా చెరుకూరి శ్రీధర్ హెచ్చరించారు.

## ముస్సిపాలిటీలో వార్డులలోని సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### -వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ముస్సిపాలిటీలోని వార్డులలో నెలకొన్న సమస్య లను గుర్తించి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్న పల్లె కిషోర్ లు అన్నారు. శనివారం పట్టణంలోని చిన్న కొండారెడ్డి కాలనీ, వాసవి కాలనీ పలు ప్రాంతాలలో వారు పర్యటించి ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని డ్రైనేజీ సమస్యలను,నీటి సమస్య లను, వీధి దీపాల సమస్యలు ఏమైనా ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య లు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకు లు ప్రసాద్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలి

### -ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే ధ్యేయం

### -కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



వార్డు కౌన్సిలర్లు వార్డుల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డా వల్లెపు వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వరప్రసాద్ ఆధర్వంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే రాబోయే ఎండాకాలంలో ప్రజలు నీటి కష్టాలు పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మున్సిపాలిటీలో నిధుల కొరత వల్ల పట్టణంలో కొన్నిచోట్ల డ్రైనేజ్,సిసి రోడ్ల నిర్మాణ పనులు ఆగిపోయాయని ఆయన తెలిపారు. కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నా రు. ఈ సందర్భంగా 32 వ వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి వార్డులో మంచినీటికి ఇబ్బందిగా ఉందని కొత్త మోటర్లు బిగించడంతోపాటు గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అధికారులు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలు మున్సిపాలిటీకి రావలసిన అన్ని రకాల పన్నులను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## కామన్ అడ్మిషన్ టెస్ట్ పై ట్రిపుల్ ఐటీలో అవగాహన సదస్సు



ప్రజాభూమి, వేంపల్లె

కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్)పై ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ట్రిపుల్ ఐటీ పోటి పరి క్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష క్యాట్ అని అన్నారు. అగ్రశ్రేణి మేనేజ్మెంట్ సంస్థల్లోకీ ప్రవేశం పొందేందుకు వీలు కల్పిస్తోందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ చదివిన విధ్యార్థులు ఒక సంస్థలో ఉద్యోగిగా కాకుండా సంస్థకే ప్రాతినిధ్యం వహించేలా తయారు అవుతారన్నారు. అలాగే విచ్చేసిన 100 పర్సెంటైల్ శిక్షణ సంస్థ నిపుణులు కిషోర్ కుమార్, రామకృష్ణ లు క్యాట్ పరీక్ష సరళి, సన్నద్ధతపై అవగాహన కల్పించారు. వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, క్వాంటిటేటివ్ ఎబిలిటీ, ఆర్థమెటిక్, ఆల్జీబ్రా తదితర ముఖ్యమైన అంశాల్లోని ప్రశ్నల తీరు, ఎలా సాధించాలో, మాక్ టెస్ట్ ల ప్రాముఖ్యతలపై విధ్యార్థులకు స్పష్టతనిచ్చారు. అనంతరం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి ఉచిత శిక్షణ అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి సిహెచ్ సిసూపరింటెండ్ గా డాక్టర్ విష్ణు శివప్రసాద్ బాధ్యతల స్వీకరణ



ప్రజా భూమి - బ్యూరో అన్నమయ్య జిల్లా

లక్కిరెడ్డిపల్లి మండల సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిడెంట్ గా డాక్టర్ విష్ణు శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్రంలో చుట్టుపక్కల మండల ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు చేయడానికి డాక్టర్లు సిద్ధంగా ఉంటారని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల డాక్టర్ గైనకాలజిస్ట్ డెంటల్ అనస్తీసియా తదితరు డాక్టర్లు ఓపీ సేవలు ఉదయం 9 గంటలు నుండి 4 గంటల వరకు అందుబాటులో ఉంటారని రాత్రివేళ డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు ఆపరేషన్స్ చేయడానికి నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రజలు వైద్య సేవలు పొందాలని అన్నారు

## గండి క్షేత్రం నిత్య అన్నదాన పథకానికి విరాళాలు




ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రతిరోజు జరుగు నిత్య అన్నదానము పథకానికి లింగాల శివ సాయి రెడ్డి వీరి ధర్మపత్ని సే రెడ్డి జోత్స్నా వీరి కుమారుడు శివ మాన్విక్ రెడ్డి, కత్తులూరు గ్రామం, పోస్ట్, వేంపల్లి మండలం, వైయస్సార్ కడప జిల్లా వాస్తవ్యులు రూ.50116/- మరియు వైసీఆర్ అజయ్ కౌశిక్ వీరి ధర్మపత్ని ఆదిలక్ష్మి వీరి కుమార్తె వసంతలు హైదరాబాద్ వాస్తవ్యులు రూ.50116/- శ్రీ స్వామివారి నిత్య అన్నదానము అకౌంట్ నకు ఈ ఇరువురు దాతలు ఆన్‌లైన్ ద్వారా విరాళాలు ఇచ్చారని ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకట సుబ్బయ్య తెలిపారు. అనంతరం వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వి.కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు వి.రాజ స్వామి, మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనము చేయించి వేదమంత్రములతో శేష వస్త్రములు ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదములను అందజేశారు.

## భూ రీసర్వే ప్రక్రియపై అవగాహన ర్యాలీ

### - రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### - తహసీల్దార్ వై.హరినాధ్ రెడ్డి




ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వే ప్రక్రియపై అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం స్థానిక చింతలమడుగుపల్లి గ్రామంలో తహసీల్దార్ వై.హరినాధ్ రెడ్డి, సిబ్బంది, రైతులు, టిడిపి నాయకులు పాల్గొని అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ భూ రీసర్వే ద్వారా ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులు భూ రీసర్వే చేయించుకోవాలని కోరారు. రైతులందరు రీసర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్ మెంట్లు తదితర పత్రాలు అధికారులకు చూపించాలన్నారు. రీసర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, టిడిపి నాయకులు శివకృష్ణా రెడ్డి, రామాంజీ, చిన్న ఓబుల్ రెడ్డి, నాగిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సభను జయప్రదం జయప్రదం చేయండి



ప్రజాభూమి, రామాపురం

రామాపురం మండల కేంద్రంలో నేడు జరిగే ఆంధ్రప్రదేశ్ క్రీడా మరియు యువజన శాఖ మంత్రి బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ పెద్ద రెడ్డేయ్య యాదవ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి కోరారు. శనివారం లక్కిరెడ్డిపల్లెలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నేతలు ప్రజలు పాల్గొని మంత్రి సభను జయప్రదం చేయాలని కోరారు

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి సి.బి.ఎస్.ఇ హై స్కూల్లో విద్యార్థులలో మానసిక శక్తితో పాటు శారీరిక శక్తిని కూడా పెంపొందించే దిశగా అడుగులు వేస్తూ పాఠశాలలో నేడు క్రీడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోరుమామిళ్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మానసిక అభివృద్ధి వైపే కాకుండా శారీరిక దృఢత్వం కోసం క్రీడల వైపు కూడా మక్కువ చూపడం అనేది చాలా గర్వంగా ఉందని, ఇలాగే తాము కూడా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడం వలనే ఇంతటి స్థాయికి చేరుకున్నానని చెప్పారు. క్రీడా కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థులను మెచ్చుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించినటువంటి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్. ఆర్.వి రామకృష్ణని అలాగే ప్రిన్సిపాల్ కళ్యాణిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి డాక్టర్. ఆర్.వి రామకృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటలలో కూడా ఎప్పుడు ముందుంటారని విద్యార్థులను ఆ దిశగా తీసుకెళ్లడానికి యాజమాన్యం అనేది నిరంతరం కృషి చేస్తుందని ఆయన మాట్లాడారు. అలాగే ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ ఈ క్రీడా కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థులు కూడాఎక్కువమంది పాల్గొని తమ ప్రతిభను చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు అలాగే వైస్ ప్రిన్సిపాల్ నమిత అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణం కొత్త వీధిలో ఉన్నా కీర్తిశేషులు బొల్లు సిద్దయ్య విశ్రాంత టీచర్, బ్రహ్మంగారిమఠం బలిజ కాపు తెలగ అన్నదానం సెక్రటరీ, మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు బొల్లు రామమోహన్ రచయిత, పోరుమామిళ్ల గ్రామపంచాయతీలో ఉన్న పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ అలుపెరగని ఉపాధ్యాయుడు, నిగర్వి, అన్నదాన సేవలో ఎనలేని కృషి చేసిన సెక్రటరీ, బొల్లు సిద్దయ్య అని అన్నారు. తదితరులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మేము ఎప్పటికీ మరువబోమని అన్నారు. అందరూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శెట్టెం ప్రతాప్, రాజా, గడ్డం వెంకటేశ్వర్లు, పసుపులేటి బాలయ్య, శ్రీకాంత్ బొల్లువెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజాదర్బార్


### ప్రజా దర్బార్ లో బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని,ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వామని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. శనివారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదా నంగా విని, వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతు న్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. తొందరలోనిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయన్నారు. జడ్పిటిసి ఎన్నికలలోఇచ్చిన హామీ మేరకు యర్రబల్లె చెరువుకు నీరు తెప్పించడంజరిగిందన్నారు రైతులుఎర్రబెల్లచెరువుకు నీళ్లు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు గ్యాస్ సిలిండర్లు పట్టివేత



ప్రజాభూమి,పులివెందుల

గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లను వినియోగిస్తున్న హొటళ్లపై డిప్యూటీ తహశీ ల్దార్ సుధీర్ తనిఖీలు నిర్వహించారు. స్థానిక అమ్మవారి శాల వీధిలోని హరవిలాస్ హొటల్లో కమర్షియల్ సిలిండర్లు వాడకుండా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారని సమాచారం రావడం తో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ తని ఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో హొటళ్లలో వాడుతున్న ఐదు సిలిండర్ లను స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండ ర్లను హొటళ్లలో వాడరాదని కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లనే వాడాలని, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
ఆదివారం 28 డిసెంబర్ 2025

# పిఎం ఎఫ్ఎం ఈ రాయితీలను అందిపుచ్చుకోండి - ఏపిఎం టి. ధనంజయ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - నారాయణవనం

కుటుంబానికి ఒక వ్యాపారవేత్త కావడానికి పిఎం ఎఫ్ఎం ఈ పథక రాయితీని సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ అధికారి టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణవనం ఎంఎస్ కార్యాలయంలో శనివారం ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రెన్యూవర్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు పేదరికం నుండి బయటపడేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రెన్యూవర్లుగా తయారు కావాలని కోరారు. చిన్న స్థాయిలో గ్రామాలలో తినుబండారాలు ప్రారంభించిన ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధిదారులు వ్యాపారాలను విస్తరించుకునేందుకు



వారికి మెలుకవులు తెలియజేశారు. సీడ్ క్యాపిటల్ ఇప్పటికే పొందినవారు పాన్ కార్డు సమకూర్చుకుని, ఉద్యమీఆధార్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికెట్ పొందిన వారికి బ్యాంకులు రాయితీ సహాయం అందిస్తాయని సూచించారు. ఎస్వి ఈపి ఏపిఎం దూర వాసులు నాయుడు మాట్లాడుతూ మెడ్ బ్లాక్ నూతనంగా ఫుడ్ ప్రోసిసింగ్ వ్యాపారం ప్రారంభించు కొనేందుకు వస్తువులు, యంత్ర సామగ్రిని సమకూర్చుకునేందుకు 10% లబ్ధిదారులు సమకూర్చుకొని మిగిలిన మొత్తం బ్యాంకు ద్వారా రుణం పొందితే అందులో 35 శాతం కేంద్ర ప్రభుత్వం రాయితీ రూపంలో అందిస్తుందన్నారు. ప్రజల అవసరాల మేరకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను తయారు చేసి ప్యాకింగ్, బ్రాండింగ్ పొందిన వారికి డ్వాక్రా సరస్సులలో అమ్ముకునేందుకు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది తో సంఘాల సంస్థాగత నిర్మాణం, సంస్థల విజన్, బ్యాంక్ లింకేజీ, జీవనోపాదులు, జండర్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధి, మెడ్ బ్లాక్, ఆర్థిక అక్షరాస్యత, వివిధ ప్రభుత్వ పథకాల వినియోగించుకోవడం పై సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమావేశంలో సిసిలు నాగేంద్ర రావు, నిమ్మి, అరుణ్ కుమార్, రాజేశ్వ రి, అకౌంటెంట్ మల్లిక, విఓఏ లు, సిఆర్పిలు, ఎంఎస్ఈసి సభ్యులు, సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ద్రవ జీవామృతం తయారీ కోసం రైతులకు డ్రమ్ములు పంపిణీ చేసిన ప్రగతి సంస్థ డైరెక్టర్ కే.వీ.రమణ

ప్రజాభూమి ప్రతినిధి
కేవీబీ పురం



కె.వి.బి పురం మండలం కొండల్లో ఆదవరం గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ వారి సహకారంతో ప్రగతి సంస్థ వారు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా



కొండల్లో ఆదవరం గ్రామంలో 40 మంది రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ద్రవ జీవామృతం తయారీ కోసం రైతులకు డ్రమ్ములు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు చేసిన ప్రకృతి వ్యవసాయ విధానాలను గుర్తు చేస్తూ గత 30 ఏళ్లుగా రసాయన పంటలు పండిస్తున్నాం, దీని ద్వారా భూమి ఆరోగ్యం పాడైపోయింది. ఆ పంటలు తినటం వల్ల మన ఆరోగ్యాలు కూడా క్షీణిస్తున్నాయి. మన పూర్వీకులు ప్రకృతిలో లభించే వనరులతోనే వ్యవసాయం చేసి మంచి దిగుబడులు సాధించటమే కాకుండా ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. వారి స్ఫూర్తితో రసాయన వ్యవసాయం నుండి ప్రకృతి వ్యవసాయం వైపు రైతు మరలాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ద్రవ జీవామృతం పంటకు ఎరువుగా ఉపయోగపడటమే గాక భూమిలోని సూక్ష్మజీవులను వృద్ధి చేస్తుంది. ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం ముఖ్యమైన కషాయం, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ నుండి పి.సి.ఓ గిరీష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రభాకర్ కమ్యూనిటీ ఆర్గనైజరులు గుణశేఖర్ కుమార్ రత్నం, ఏపీ సీ ఎన్ ఎఫ్సంస్థ సిబ్బంది రేణుక, బుజ్జమ్మ సరిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తిరుపతి పార్లమెంట్ మీడియా కో - ఆర్డినేటర్‌గా కందేరి కార్తీక్ నాయుడు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి
- బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం లోని కారణి మిట్ట గ్రామానికి చెందిన కందేరి కార్తీక్ నాయుడును పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన మీడియా వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మీడియా కో – ఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో అనుభవం కలిగిన కార్తీక్ నాయుడు గతంలో పలు బాధ్యతలు నిర్వహిస్తూ తనదైన శైలిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీడియా సమన్వయం, పార్టీ కార్యక్రమాల ప్రచారం, ప్రజలతో సంబంధాల బలోపేతం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో - ఆర్డినేటర్ శంకర్ రెడ్డి, బి.ఎన్ కండ్రిగ తెలుగుదేశం పార్టీ నాయకులు రవి నాయుడు, ముని చంద్ర నాయుడు, మధు నాయుడు, వెంకటరత్నం, వీరరాఘవులు, గంగయ్య, బెల్లంకొండ.రామచంద్రయ్య, సతీష్ నాయుడు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు...

## ఎన్టీఆర్ నగర్ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువల నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి
- బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం లోని తలారి వెట్టు పంచాయతీ పరిధిలో గల ఎన్టీఆర్ నగర్ ఎస్సీ కాలనీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా పట్టణాలు, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులకు వేగం పెరిగింది. ఎన్నాళ్లుగానో ప్రజలను ఇబ్బంది పెట్టిన మురుగు నీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వర్షా కాలంలో రహదారుల పై నీరు నిల్వ ఉండడం, కాలనీల్లో దుర్వాసన రావడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణలో పనులు కొనసాగుతున్నాయని, నాణ్యత పై రాజీ పడకుండా నిర్మాణాలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఈ పనుల వల్ల వరదల సమస్య తగ్గడమే కాకుండా ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో పనులు పూర్తికాగా..మరికొన్ని ప్రాంతాల్లో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. స్థానిక ప్రజలు ఈ చర్యల పై సంతోషం వ్యక్తం చేస్తూ..గత ప్రభుత్వాల హయాంలో పట్టించుకోని సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు...

## కోట బాల సదనంలో దాసరి అజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

### పలువురికి ఆదర్శంగా నిరాడంబరంగా సాగిన జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



దళిత ఉద్యమ నేత సీనియర్ జర్నలిస్ట్ దాసరి సుందరం మనుమడు దాసరి.అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కోటలోని బాల సదనంలో నిరాడంబరంగా జరిగాయి. అజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కోటలోని బాల సదనంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి



అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అజయ్ కుమార్ వారి తల్లితండ్రులు బిస్కెట్లు పండ్లు పంచి పెట్టారు. అజయ్ కుమార్ కి బాల సదనం అధికారి ముని కుమారి, మరియు విద్యార్థినులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి మా మనుమడు అజయ్ కుమార్ పుట్టిన రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సుందరం తెలిపారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ ముని కుమారి, దాసరి.అరుణ్ కాంబ్లే కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...

# రోడ్లు, ఇంటి పట్టాలపై కలెక్టర్ వెంకటేశ్వర్లు కు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి

### - ఎరికంబట్టు రోడ్డు నిర్మించాలని జడ్పీటీసీ సుమన్ విజ్ఞప్తి





ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

సత్యవేడు నియోజకవర్గంలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ, దుస్థితిలో ఉన్న రోడ్లు నిర్మించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరారు. శనివారం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తమ మండలం లోని ఎరికంబట్టు కు రోడ్డున్నిర్మించాలని, అలాగే నారాయణవనం ఎన్టీఆర్ కాలనీలో మిగిలి ఉన్న భూమిలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు మండలం ఎస్ ఎస్ బి పేటలో ఉన్న భూమిని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని, అలాగే నియోజకవర్గంలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సత్యవేడుతో పాటు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను తక్షణం భర్తీ చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరారు. స్పందించిన కలెక్టర్ ఎస్ ఎస్ బి పేట లో ఉన్న భూమిని తాను కూడా పరిశీలించానని, తప్పక పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు రోడ్ల నిర్మాణం, వీఆర్వో ఖాళీల భర్తీ అంశంపై కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో వింటర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

### విద్యార్థుల్లో క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాల అభివృద్ధే లక్ష్యం - ప్రధానోపాధ్యాయులు కే.రమణయ్య

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ బస్ మండలీజ్, శ్రీసిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వింటర్ కోచింగ్ క్యాంపు శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రమణయ్య మాట్లాడుతూ..ఈ శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆటల ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మ్యాజిక్ బస్, శ్రీసిటీ నిర్వహిస్తున్న స్పోర్ట్స్ ఫర్ ఎక్సలెన్సీ ప్రాజెక్టో భాగంగా విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో శిక్షణ అందించి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని కోచ్ బి.రాంబాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఈ. మస్తానయ్య, ఎస్.హరిబాబు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో మ్యాజిక్ బస్ మండలీజ్, శ్రీసిటీ వారి ఆధ్వర్యంలో స్నాక్స్ అందజేస్తున్నారు. నాలుగు రోజుల పాటు ఈ వింటర్ కోచింగ్ క్యాంపు కొనసాగుతుందని కోచ్ బి.రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెరిగి ప్రతిభ వెలుగులోకి వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు...



# శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ నందు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ నందు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. గూడూరు శాసనసభ్యులు డా.పాశిం.సునీల్ కుమార్ చోరవతో లో వోల్టేజ్ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్న శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీవాసులు కరెంటు సమస్యను పరిష్కరించిన డాక్టర్ పాశిం.సునీల్ కుమార్. తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎప్పటి నుంచి కరెంటు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన కాలనీ ప్రజలకు మన ప్రియతమా ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్ కరెంటు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ , తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి సిద్ధప్ప రెడ్డి పోలమ్మ మాట్లాడుతూ..మా గ్రామంలో ఎన్నో రోజుల నుంచి కరెంట్ లో వోల్టేజ్ సమస్యను మన ప్రియతమ ఎమ్మెల్యే శాసన సభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ కి మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్న షేక్ జలీల్ అహ్మద్‌కి మా సమస్యను తీర్చినందుకు మా గిరిజన ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎలక్ట్రికల్ ఏడీ, ఏఈ 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# విద్యార్థి దశలోనే యువత దేశభక్తిని పెంపొందించుకోవాల

### -తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

వీర బాల దివస్ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యా జ్యోతి పబ్లిక్ స్కూల్ నందు వీర బాల దివస్ కార్యక్రమాన్ని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకురాలు కండ్రిగ ఉమా విద్యా జ్యోతి పబ్లిక్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జనవరి 9న 2022వ సంవత్సరం ఈ మేర గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు, చరిత్ర పుటల్లో అనేక మంది భరతమాత స్వేచ్ఛ కోసం సంస్కృతి యొక్క రక్షణ కోసం తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారని ఆకోవలో పెద్దలే కాదు చిన్నారులు కూడా ఉన్నారని వారే బాబా జోరవర్ సింగ్ మరియు బాబా పతే సింగ్ వీరు పదవ సిక్కు గురువు అయినటువంటి శ్రీగురు గోబింద్ జీ చిన్న కుమారులు ఆ చిన్నారుల ధైర్య సాహసాలని త్యాగనిరతిని స్మరించుకుంటూ అటువంటి వీరపుత్రులను కన్న మాతృమూర్తులను నమస్కరించుకుంటూ దేశ వ్యాప్తంగా 26 డిసెంబర్ న వీర బాల దివస్ గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు...



# తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా పనబాక లక్ష్మీ

### శుభాకాంక్షలు తెలిపిన కూరపాటి శంకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలుగా నియమితులైన పనబాక లక్ష్మిని సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రామ్ కో - ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి దుస్సాలవాలతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆమె నాయకత్వంలో తిరుపతి పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సత్యవేడు నియోజకవర్గ పార్టీ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. పనబాక లక్ష్మీ స్పందిస్తూ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ నాయకులు సతీష్ నాయుడు, మునస్వామి యాదవ్, ముని చంద్ర నాయుడు, తిరుపతి పార్లమెంట్ మీడియా కో - ఆర్డినేటర్ కందేరి కార్తిక్, పిచ్చాటూరు సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు, మోహన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, సాయి కృష్ణ చౌదరి ఇంకా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

ఆదివారం 28 డిసెంబర్ 2025


# బలహీన వర్గాల సమిష్టి పోరాటాలతోనే జగన్ ఓటమి

## - డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

వైసిపి ప్రభుత్వ పాలనలో అణచివేతకు గురైన వారికి అండగా నిలవడంలోనూ.. అరాచక జగన్ రెడ్డి తుగ్లక్ పాలనను అంత మొందించడంలోనూ బలహీన వర్గాల సమిష్టి పోరాటాలు అత్యంత క్రియా శీలకమైనవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి. దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి గుర్తు చేశారు. గత వైసిపి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రతీ పోరాటంలో ముందుండి పార్టీ శ్రేణులలో స్ఫూర్తిని నింపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ బిసి నాయకుడైన రెడ్డివారి గురవారెడ్డిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి నాయకులు ఆయనకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దశరధాచారి మాట్లాడుతూ..నాటి వైసిపి ప్రభుత్వ అరాచక చర్యలను ఎదుర్కొని నిలబడి, జగన్ రెడ్డిని గద్దె దించడానికి ముందుండి పోరాటాలు చేసిన బిసి, ఎస్సీ, ఎస్టి మైనారిటీ వర్గాలకు అటు నామినేటెడ్ పదవులలో మరియు ఇటు



తెలుగుదేశం పార్టీ యొక్క వివిధ కమిటీలలో ఇప్పుడు ఇస్తున్న దాని కన్నా మరింతగా వారి ప్రాతినిధ్యం పెంచి వారి త్యాగాలకు తగిన గౌరవం దక్కేలా చూసే బాధ్యత ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి మరియు జనసేన పార్టీలు తీసుకోవాలని సూచించారు. సన్మాన గ్రహీత రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల త్యాగాలే తెలుగుదేశం పార్టీకి మూలధనం అని జగన్ రెడ్డి యొక్క రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఎదుర్కునే క్రమంలో తమ మాన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన గొప్ప కార్యకర్తలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. అటువంటి ఘనత వహించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైనందుకు తాను గర్వంగా భావిస్తున్నానని తనకు వచ్చిన విధంగానే తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ తన పై ఎంతో నమ్మకంతో తనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారని వారి నమ్మకాన్ని వమ్ము కానీయకుండా గ్రంథాలయ సంస్థ ఔన్నత్యాన్ని పెంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. కార్యకర్తల త్యాగాలను విస్మరించకుండా.. వారి కష్టనష్టాలకు పరిష్కారంగా నిలిచి వారిని ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ, బిజెపి మరియు జనసేన పార్టీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముక్త కంఠంతో సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, బీమాల భాస్కర్ ముదిరాజ్, డి.వి.నారాయణ, బిజెపి నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, యస్సీ రమణ, వజ్రం కిషోర్, మునిరాజా యాదవ్, కోట చంద్రశేఖర్, ప్రముఖ న్యాయ వాదులు సురేంద్ర, ముదిరాజ్, అంకయ్య, బిసి మరియు యస్సీ విభాగం విభాగం నాయకులు జనార్ధన్ రెడ్డి, మణి, కుమార్, కూలి సన్నీ, రామకృష్ణ, సంజాకుల మురళీకృష్ణ, సుజిత్, సాయి నాయుడు, రమేష్, కృష్ణమూర్తి, నాగరాజు, శేఖర్, శంకరయ్య, పూల శేఖర్, సులేమాన్, భాస్కర్, ఆనంద్, గాజుల భగత్, తదితరులు పాల్గొన్నారు...

# చిట్టమూరులో జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ

## విద్యార్థుల ర్యాలీకి సహకరించిన టీఎంఆర్ విద్యా సంస్థల అధినేత తమ్మిరెడ్డి మనోహర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం, కొత్త గుంట వద్ద టీఎంఆర్ విద్యా సంస్థల అధినేత తమ్మి రెడ్డి మనోహర్ రెడ్డి పూర్తి స్థాయి సహకారం తో టీఎంఆర్ విద్యా సంస్థలో చదివే సుమారు 800 మంది విద్యార్థులతో జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి కొత్త గుంటలో నిరసన ర్యాలీ చేస్తూ .విద్యార్థుల భారీ నినాదాలతో గూడూరు జిల్లా సాధన లక్ష్యంగా విద్యార్థులు కదం తొక్కారు. మానవహారం గా విద్యార్థులు ఏర్పడి నిరసనలు చేయడంతో కొత్త గుంట లో ట్రాఫిక్ స్థంభించింది.లి జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీజూరు మల్లికార్జున రావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో జిల్లాల పునర్విభజనలో భాగంగా గూడూరు నియోజకవర్గం ప్రజల నిర్ణయం తీసుకోకుండా.. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండ అన్యాయం గా 120 కిలోమీటర్లదూరంలో ఉన్న తిరుపతి జిల్లా లోగూడూరు ను కలిపారు. దింతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబులు గూడూరు జిల్లా చేస్తాము లేకుండా ఉంటే నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. కానీ నేడు ఏది చేయకుండా గూడూరు ప్రజలకు అన్యాయం చేశారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.లి రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాల ఏర్పాటు పై ప్రభుత్వం పరిశీలన కొనసాగిస్తోంది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం జిల్లాల ఏర్పాటు పైవిశ్లేషణ జరిగింది.ఈనేపథ్యంలో అన్ని వనరులు ఉన్న గూడూరు జిల్లా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.లి టీఎంఆర్ సంస్థల అధినేత తమ్మి రెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సాగు, తాగునీటి వనరులు, ఆర్థికంగా, అభివృద్ధి పథంలో ప్రాంతాలను జిల్లాగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గూడూరు జిల్లా చేస్తే అన్నిరంగా ల్లో అభివృద్ధి చెందుతుంది సూళ్లూరుపేట, వేంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాలను కలుపుకుని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలతో గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలన్నారు. గూడూరు జిల్లా సాధన సమితికి మా విద్యా సంస్థలు సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్లి కరస్పాండెంట్ తమ్మిరెడ్డి మనోహర్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు మరియు జేఏసీ కన్వీనర్ పునాబాక జనార్థనం, జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీజూరు మల్లికార్జున రావు,జేఏసీ సెక్రటరీ మీజూరు మాధవ్, జేఏసీ కార్యవర్గం పనబాక హేమంత్, పాల మల్లికార్జున భూపాతిసాయి, జనసేన కోట మండలం అధ్యక్షులు దామవరపు బాల సుబ్రహ్మణ్యం, యువ నాయుకులు ఆశం శ్రీనివాసులు నెల్లిపూడి అన్వేష్, పామల వెంకటరమణయ్య, దమ్మయి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.






# కమ్మకుల సంఘం పటిష్టతకు కలసి రావాలి - కమ్మ సేవాసమితి ఆత్మీయ సమావేశం

ప్రజాభూమిప్రతినిధి - విజయపురం

కమ్మ కుల సంఘం ఐక్యత, పటిష్టతకు ప్రతి ఒక్కరు కలసి రావాలని పిలుపునిచ్చారు. శనివారం నగరి సమీపంలోని సాయిబాబా కళ్యాణ మందిరంలో నగరి నియోజకవర్గ కమ్మ సేవా సమితి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్మ కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని, అందులో ఆర్థికంగా ఉన్నవారు కొందరైతే, లేని వారు ఎందరో ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కమ్మ కులస్తుల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఒక సంఘం అంటూ ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచనతోనే ఇక్కడ ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కమ్మ కుల సంఘం ఏర్పాటు చేసుకుని తద్వారా కమ్మ కులస్తుల్లోని పేదలకు విద్య, వైద్యం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఇతర కులాల్లోని పేదలకు ప్రభుత్వపరంగా ఆదుకునేలా మన కమ్మ కులస్తులకు అవకాశం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆనాడు ప్రతి పేదవాడికి గూడు, కూడు గుడ్డ అందించి నప్పుడే సమాజం గుర్తిస్తుందని పేర్కొన్నారు.. అదే స్ఫూర్తితో కమ్మ వారంతా ఐక్యతతో సంఘం ఏర్పాటు చేసుకొని మన పేదలకు సాయం చేసి ఆదుకుంటే మనకందరికీ పేరు ప్రతిష్టలతో పాటు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రసాద్ బాబు, లక్ష్మీపతి, జయ చంద్ర నాయుడు, పురుషోత్తమ నాయుడు, ఢిల్లీ బాబు ముందుకు రాగా, నగరి నియోజకవర్గం నుంచి గాక చుట్టుపక్కల నియోజకవర్గం నుంచి పలువురు కమ్మ సోదరులు వందలాది మంది పాల్గొన్నారు.




# ఉరుసు ఉత్సవంలో తెలుగుదేశం నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న జూమ్లే పీర్ దర్గా గందోత్సవంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఉరుసులో పాల్గొని దర్గాలో చద్దర్ మరియు బూంది సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొని కుల మతాలకు అతీతంగా ముస్లిం సోదరులు మరియు హిందూ సోదరులు ఈ గంధోత్సవంలో పాల్గొని విజయోత్సంగా జరుపుతున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ..ఆయన తరపున ఈ గందోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమం జరపడం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ గందోత్సవం రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే సహాయ సహకారాలతో కుల మతాలకు అతీతంగా జరుపుకుంటున్న శ్రీకాళహస్తి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్. ఎస్.ఎం షఫీ, దేవస్థానం పాలక మండలి సభ్యులు గాదిపాకుల గోపి,వార్డ్ ఇంచార్జ్. పోలూరు.శ్రీనివాస్ రెడ్డి, ఐటీడీపీ. ఖాదర్, నియోజకవర్గం మైనారిటీ ఉపాధ్యక్షులు షఫీ, మీర్జా.ప్రధాన కార్యదర్శి. సీ.ఎస్. మస్తాన్, అధికార ప్రతినిధి జహీర్, కార్యదర్శి నయీమ్, రఫీ బాయ్, సాజిద్, జాకీర్, షాబుద్దీన్ హర్షద్, నాయకులు దొరబాబు బుజ్జి, ఆర్ముగం, రూకేష్, తదితర నాయకులు పాల్గొన్నారు...






# ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ సభ్యునిగా కేసి అంకయ్య ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇటీవల నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ యూనియన్ కార్యక్రమాలు నిర్వహించకపోవ డంతో ఈ నెల ఎనిమిదో తేదీన జిల్లా కమిటీని రద్దు చేశారు. దీని స్థానంలో తిరుపతి నుండి పత్తికొండ మురళి, హేమ చంద్రారెడ్డి, చల్లా వెంకటయ్య, భాను సుందర్, చిత్తూరు నుండి సుగుణ శేఖర్ రెడ్డి, మదనపల్లి నుండి షాజహాన్ భాష, పీవీ ప్రసాద్, సోమశేఖర్, శ్రీకాళహస్తి నుండి కాకి.చిన్న అంకయ్య లను 9 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి.మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక జరిగే వరకు వీరు కొనసాగుతారని తెలిపారు. ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థి సత్తు అంకయ్యకు తప్ప మరెవ్వరికీ మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. యూనియన్ తో సంబంధంలేని వారికి తాము మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ అభ్యర్థి సత్తు అంకయ్యకు ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ కార్యకర్తలు, న్యాయవాదులు తమ ప్రాధాన్యత ఓటు వేసి ఐలు అభ్యర్థి గెలుపుకు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు...



# మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఘన స్వాగతం పలికిన కాయం హరినాథ్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట

విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో తిరుపతి లోని రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయం లో నిర్వహిస్తున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025 - అతిథిగా పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ని తిరుపతి విమానాశ్రయం లో బిజెపి నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికిన బీజేపీ జిల్లా కార్యదర్శి కాయం హరినాధరెడ్డి. మంత్రి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ జిల్లా పార్టీ విషయాలపై కొద్ది సమయం చర్చించి తదుపరి రోడ్డు మార్గాన భారతీయ విజ్ఞాన సమ్మేళన కార్యక్రమానికి బయలుదేరారు



# పాఠశాల వార్షిక తనిఖీ



ప్రజాభూమిప్రతినిధి - నగరి

మండలంలోని అడవికొత్తూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను వార్షిక తనిఖీలో భాగంగా ఎంఈవో శ్రీదేవి తనిఖీ చేశారు. శనివారం పాఠశాలకు వెళ్లిన ఆమె అకడమిక్ అంశాలను, 1 నుంచి 5 తరగతుల పిల్లల భాషా సామర్థ్యాలను, జీఎఫ్ఎల్ఎన్ అమలు, హెచ్‌పీసీ కార్డులు, విద్యార్థుల అసెస్‌మెంను పరిశీలించారు. 3,4 తరగతి విద్యార్థులు కొంత వెనుకబడి ఉన్నారని ఆ తరగతుల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించి సామర్థ్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. 1.2 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు స్థాయికి మించి వుండడంతో ఆ తరగతుల ఉపాధ్యాయులనుఅభినందించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉంచడంపై ప్రధానోపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పేనల్ ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

# గోవింద భక్తుల అన్నదానం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

పట్టణ పరిధిలోని గోవింద భక్తులు పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్థానిక కరియమాణిక్యస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గోవింద భక్తులు మాట్లాడుతూ ముడుపుకట్టుకొని పాదయాత్ర చేసే మునుపటి రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భారీ ఎత్తున చేపట్టిన అన్నదాన కార్యక్రమంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.



# తహసిల్దార్ లేక ఓజిలి మండల ప్రజలు అవస్థలు

## డిప్యూటీ తహసిల్దార్ డ్యూటీలో ఉన్నట్టా..లేనట్టా..

## ప్రజల కష్టాలు కడితేరేది ఎప్పుడు.. రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించేది ఎప్పుడు..

ప్రజాభూమి ప్రతినిధి - ఓజిలి

తిరుపతి జిల్లా ఓజిలి మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ కొన్ని రోజుల క్రితం సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే.. తాసిల్దార్ లేనప్పుడు డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయం బాధ్యతలు దగ్గరుండి చూసుకోవాలి.కానీ ఓజిలి మండలంలో ఇందుకు భిన్నంగా జరుగుతోంది. శనివారం మండలంలోని రేషన్ డీలర్ల మీటింగ్ ఉందని రెవెన్యూ కార్యాలయానికి 10 గంటలకి రాగా..అధికారులు మాత్రం 11 గంటలు దాటుతున్న కార్యాలయానికి రాకపోవడంతో రేషన్ డీలర్లు పడి కాపులు కాస్తున్నారు. మండల ప్రజలు సమస్యలతో సతమతమవుతూ సమస్య పరిష్కారం కోసం అర్జీలు రాసుకుని కార్యాలయానికి వస్తే కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనం ఇస్తున్నాయి. ఖాళీ కుర్చీలను చూసినా అర్జీదారులు అసహనంతో తిరిగి వెళ్ళిపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఓజిలి మండలానికి రెగ్యులర్ తహసీల్దారుని నియమించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు...





# జనవరి 7న తొలగింపులు ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి-నగరి

జాతీయ రహదారి వెడల్పులో భాగంగా తొలగించనున్న భవనాలు, విగ్రహాలు, ఆలయాలకు జనవరి 6వరకే గడువని 7వ తేదీ నుంచి తొలగింపులు ప్రారంభమౌతుందని ఆర్డీవో అనుపమ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండచుట్టు మండపం, నెత్తం కండ్రిగ పాఠశాల మినహా మిగిలినవన్నీ తొలగించేస్తామన్నారు.

# చిత్తూరు బీజేపీ సోషియల్ మీడియా సభ్యులుగా ఏ ఎస్ రాజదొరై నియామకం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

చిత్తూరు జిల్లా బీజేపీ సోషియల్ మీడియా సభ్యులుగా నగరికి చెందిన ఏ ఎస్ రాజ దొరైని నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు జగదేశ్వర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజ దొరై తనపై నమ్మకంతో ఈ పదవికి తనను ఎంపిక చేసిన జిల్లా బీజేపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీజేపీ పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి, బీజేపీ బలోపేతంకు తన వంతు కృషి చేస్తా మన్నారు.



# ప్రతి కొనుగోలుకు రశీదు పొందాలి

ప్రజాభూమిప్రతినిధి - నగరి

వినియోగదారులు ప్రతి కొనుగోలుకు రశీదు పొందాలని సీఆర్ఎల్ఆర్, ఎస్‌డబ్ల్యుఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. రామచంద్రన్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థులకు ఆయన వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి కొనుగోలుకు బిల్లులు తప్పనిసరిగా పొందాలన్నారు. పొందే బిల్లులు మన కొనుగోలుకు సంబందించినవేనా, అందులో పేర్కొన్న ధరలు సక్రమంగా ఉందా అనే అంశాలు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే వాటిని కన్జ్యూమర్ కోర్టులో పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



# కలతూరు లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం....!

**• కలతూరు కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా తనయులు వైద్య శిబిరం ఏర్పాటు....**

**• 50 మంది ఆపరేషన్ కు తరలింపు... • 200 మంది కి ఉచిత వైద్య సేవలు అందజేత.**

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కలతూరు గ్రామంలో కీర్తిశేషులు కలెక్టర్ కృష్ణారెడ్డి (సామాజికవేత్త) (కాంట్రాక్టర్) జన్మదినం సందర్భంగా శనివారం ఆయన తనయులు ముని రమణారెడ్డి, లీలా చంద్ర రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డిలు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అరవింద్ సొసైటీ తిరుపతి శాఖ మరియు శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి చే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కలతూరు




స్వర్ణ లింగేశ్వరపురం వేమలపూడి కొండల్లో ఆధారం కేవీబీ పురం కాట్రపల్లి రాయపాడు ఓల్లూరు పాతపాలెం తదితర గ్రామాల నుంచి కంటి సమస్య ఉన్నవారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. కృష్ణారెడ్డి తనయులు ప్రతి సంవత్సరం సొంత మండలంలో సొంత గ్రామంలో పేద ప్రజలకు సొంత ఖర్చులతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా తండ్రి జన్మదినం సందర్భంగా శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్ 50 మందిని వాహనం ద్వారా తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రికి తరలించారు కృష్ణారెడ్డి తనయులు ముగ్గురు తిరుపతిలో వివిధ వ్యాపారాల్లో అదేవిధంగా కాంట్రాక్టర్లుగా సిరపడ్డారు. కానీ సొంత పంచాయతీలో పేదలకు సాయం చేయుటలో భాగంగా తండ్రి కలతూరు కృష్ణారెడ్డి అడుగుజాడల్లో తనయుల సైతం నడుస్తున్నారు. వారి సొంత నిధులను పేదలకు సాయం చేయడం అదేవిధంగా కీర్తిశేషులు కృష్ణారెడ్డి కలతూరు లో నివాసం ఉన్నప్పుడు కాంట్రాక్టర్ గా కొనసాగుతూ రోడ్డు నిర్మాణాలు బ్రిడ్జ్ నిర్మాణాలు పంట కాలువలు నిర్మాణాలు సైతం ఏర్పాటు చేశారు. తండ్రి బాటలో తనయుల సైతం తిరుపతిలో స్థిరపడ్డప్పటికీ సాయం చేసే గుణ లక్షణాలు కలిగి ఉన్న నేపథ్యంలో పేదలకు సాయం చేయడమే కాకుండా శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి చే వైద్య బృందాన్ని సొంత ఖర్చులతో తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించడం ఆపరేషన్ కావలసిన వారిని ఆపరేషన్ చేయించడం చేయిస్తూ పంచాయతీ ప్రజల మన్ననులు పొందుకుంటున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి భోజన సదుపాయాలు సైతం ఏర్పాటు చేశారు. అరవింద్ కంటి ఆసుపత్రి ఆప్టాలజిస్ట్ రోగులను పరీక్షించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం లో అరవింద కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలతూరు పంచాయతీ పెద్దలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం పేదల పట్ల ప్రేమతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్న కృష్ణారెడ్డి కుటుంబానికి తన తనయులకు కృతజ్ఞతలు తెలిపారు.



# భూముల రీ సర్వేలో రెవెన్యూ అధికారులు అవకత అవకలకు పాల్పడితే చర్యలు తప్పవు-గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - చిల్లకూరు

తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని పున్నప్పువారిపాలెం గ్రామంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కడివేడు రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు మా దృష్టికి వచ్చిందని వీటి పై ప్రభుత్వ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా దొంగ పట్టాలు దొంగ పట్టాదార్ పాస్ పుస్తకాలు మీ వద్దకు తీసుకొస్తే అటువంటి వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన హెచ్చరించారు. అలాంటి అవకతవకలకు పాల్పడిన ఏ వ్యక్తి అయినా సరే ఎంత పెద్ద నాయకుడైనా సరే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ముందుగా పంచాయతీరాజ్ శాఖ, మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 4 కోట్ల రూపాయల వ్యయంతో 16వ నెంబర్ జాతీయ రహదారి బూధనం టోల్ ప్లాజా నుండి పున్నప్పువారిపాలెం గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ, పెన్వర్ కంపెనీ ప్రతినిధులు గంట మధుకృష్ణ, తెలుగుదేశం చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...



# విక్రృతమాల గృహ సముదాయంలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం

**2 రోజుల్లో అధికార యంత్రాంగం కదలాలి లేకుంటే 31న శ్రమదానం చేస్తా..-సిపిఐ జాతీయ నాయకులు నారాయణ**



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

రెండు శాఖల మధ్య సమన్వయ లోపం విక్రృతమాల గృహ సముదాయ లబ్ధిదారులకు శాపంగా మారిందని సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ నారాయణ అవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గృహ నిర్మాణ శాఖ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి తిరుపతి నగరపాలక సంస్థకు అప్పగించడం జరిగిందన్నారు. కార్పొరేషన్ అధకారులు ఎంపిక చేసిన లబ్ధిదారులకు లాటరీ ద్వారా గృహాలను కేటాయించారు. ఏడేళ్లవుతున్నా..కాలనీల్లో కనీస వసతులు కల్పించకపోవడం పై విక్రృతమాల ప్రభుత్వ గృహాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా పర్యటన చేయడం జరిగిందని ఆయన అన్నారు. పట్టణ ప్రాంత పేద ప్రజల సొంతింటి కల సాకారం చేసే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గృహ సముదాయాల్లో



కనీస వసతులు కరవవుతున్నాయి. కనీస వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం జరిగిందని దీనిని వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో 31వ తేదీన కాలనీలో కాలనీ ప్రజలతో కలిసి శ్రమదాన కార్యక్రమం చేస్తానని ఆయన అన్నారు. తిరుపతిలో పేదప్రజల కోసం 2015లో..84 కోట్ల వ్యయంతో రేణిగుంట సమీపంలో విక్రృతమాల వద్ద గృహ సముదాయ నిర్మాణాలు చేపట్టారు. 35 ఎకరాల విస్తీర్ణంలో 1800 ఇళ్లు నిర్మించారు. 2 కమ్యునిటీ భవనాలు, రెండు పాఠశాలలు, పార్క్..ఇలా అత్యంత నివాసయోగ్యంగా ఉండేలా గృహ సముదాయాన్ని నిర్మించారు. 2018 నాటికి పూర్తికాగా..2019లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు కేటాయించారు. అద్దె ఇళ్లలో ఉంటున్న పేదలు సొంతింటి కల నెరవేరిందన్న ఆనందంతో విక్రృతమాల గృహ సముదాయంలో చేరిపోయారు. లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించడంతో తమ పని పూర్తయిందని నగరపాలక సంస్థ అధికారులు భావించారు. భవనాలు నిర్మించడంతో బాధ్యత తీరిందని గృహనిర్మాణ శాఖ అధికారులు చేతులు దులుపుకున్నారు. పూర్తిగా వసతులు కల్పించకుండానే రెండు శాఖలు పక్కకు తప్పుకోవడంతో లబ్ధిదారులకు తలనొప్పిగా మారింది. ఎడాపెడా విద్యుత్ కోతలు, తాగు నీటితో సతమతవుతున్నారు. నగర శివారులో ఉండటంతో రవాణా సౌకర్యం లేక ఇక్కట్లు పడుతున్నారు. పిచ్చి మొక్కలు పెరిగి పాములు, పురుగులు బెడద ఎక్కువైందని లబ్ధిదారులు వాపోతున్నారు. కమ్యునిటీ భవనాలు, పాఠశాలలు నిర్మించిన అధికారులు వాటి నిర్వహణ గాలి కొదిలేశారు. ఇళ్లు కేటాయిస్తే సరిపోదని మౌలిక సదుపాయాలు కూడా కల్పించాల్సిన అవసరముందని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. అందుకే అభివృద్ధి కమిటీ నాయకుల కోరిక మేరకు నేను ఈ కాలనీని సందర్శించాలని ఈ కాలనీలో కనీస వసతులు లేకుండా నివాసముంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు కాలనీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఈ నెల 31వ తేదీన కాలనీ ప్రజలతో కలిసి శ్రమదానం ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు కొంతమేరకు కృషి చేస్తానని ఆయన అన్నారు...

# ఎర్రచందనం వాహనంతో సహా 6మంది స్మగ్లర్లు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా అటవీ శాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణకు డిసెంబర్ 26వ తేదీ రాత్రి దీన్నెల అటవీ పరిసర ప్రాంతాల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన సమాచారం మేరకు రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు అండ్ (స్ట్రైక్ ఫోర్స్) ప్రొటెక్షన్ వాచర్స్, తలకోన నార్త్ బీట్ పరిధిలో వి.ఆర్ కాలనీ దగ్గర కాపుకాయు చుండగా..డిసెంబర్ 27 వ తేదీ తెల్లవారు జామున అనుమానిత కార్ రావడం గమనించి కారును ఆపడానికి ప్రయత్నించగా.. కోటకాడపల్లి దీన్నెల రోడ్డు మధ్యలో వి.ఆర్.కాలనీ దగ్గర కారును వదిలి కొందరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయ్నతించగా..తమిళనాడు రాష్టానికి చెందిన రాధాకుమార్, శక్తీవేల్ ముత్తు, బాబు దొరైరాజ్, కే. శక్తీ, శివకుమార్ సెంజి,నిఅనుమన్ లను సిబ్బంది చుట్టు ముట్టి పట్టుకొని అదుపులోనికి తీసుకున్నారు. మరియు ఒక కారును, 06 - 167 కిలోలు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకొన్న కారు మరియు 06 ఎర్రచందనం దుంగల విలువ సుమారు. రూ.9 లక్షలు మతింపు వేయడమైనది. పారిపోయిన ముద్దాయి కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి అని తెలియజేయడమైనది. పై దాడిలో ఎఫ్.ఎస్.ఓ బి. మునిస్వామి నాయక్, ఎఫ్.బి.ఓ లు వై.రాజేష్ కుమార్, జి.ప్రదీప్, జే.బి. నిఖిల్, ఎం.సదాశివయ్య, సి.రవి, డ్రైవర్ హెచ్.శంకర్, తేజ మరియు ప్రొటెక్షన్ వాచెర్లు పాల్గొన్నారు...

# టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా రామచంద్ర యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా వెంకట రామచంద్ర యాదవ్ ను శనివారం పెన్షనర్స్ భవనంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామచంద్ర యాదవ్ టీటీడీలో ఉద్యోగిగా పని చేసే సమయంలో కూడా ఉద్యోగ సంఘ నేతగా టిటిడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవలందించారు. పదవీ విరమణ అనంతరం రామచంద్ర యాదవ్ ను పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆయన సేవలను అవసరమని గుర్తించిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..తనను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. పెన్షనర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపడం నా వంతుగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. రామచంద్ర యాదవ్ నాయకత్వంలో అసోసియేషన్ మరింత బలోపేతమై పెన్షనర్ల కు ఆత్మవిశ్వాసం కలిగించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం వంటివి మీ నాయకత్వంలో ముందుకు సాగాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు...

# జయహో సునీల్ జయ జయహో చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - కోట




ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముందుంటారని మరో మారు రుజువైంది. గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు..గత వైసిపి నిర్వాకం వల్ల తిరుపతిలో కలిసిన గూడూరు నియోజకవర్గం తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాల్సిందిగా యువ నాయకులు విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబును పాదయాత్ర సందర్భంగా..మన ప్రియతమ శాసనసభ్యులు సునీల్ కుమార్ కోరారు పాత్రయాత్ర సందర్భంగా ఇచ్చిన మాటను గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టాన్ని ఆమోదిస్తూ..గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి లోకేష్ బాబుకి మా ప్రియతమ శాసనసభ్యులు డా.పాశిం.సునీల్ కుమార్ కి..కోట మండల తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తుంది..

# యన్.టి.ఆర్ రాజుకి నివాళులు అర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



ఆంధ్ర ప్రదేశ్ జోన్ 4 మీడియా కో - ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తండ్రి ఇటీవల రామచంద్ర రాజు యన్.టి.ఆర్ రాజు మరణించడం జరిగింది. శనివారం తిరుమలలో ఆయన స్వగృహం నందు ఉత్తర క్రియలు జరిగాయి. ఈ సందర్భంగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా యన్.టి.ఆర్ రాజు చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు ఓరదర్చారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రులు పాల్గొన్నారు...



# యంగ్ ఎంప్లాయి సోషల్ సర్వీసెస్



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్ రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలో ఉన్నటువంటి గిరిజన పాఠశాల బాలుర పాఠశాల బాలాజీ కాలనీ నందు యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ శ్రీకాళహస్తి వారిచే 8 ఫ్యాన్లు వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు సంస్థ అధ్యక్షులు హేమ కుమార్ మాట్లాడుతూ..మౌలిక వసతులు కల్పనలో భాగంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ఏవైతే వసతుల కల్పనలోని లేమి ఉన్నదో వాటిని పాఠశాల ప్రిన్సిపల్ విజయ భాస్కర్ రెడ్డి అభ్యర్థన మేరకు ఫ్యాన్లు ఇవ్వడం జరిగిందని ఇటువంటి సౌకర్యాలు ఏమైనా అవసరమైనచో భవిష్యత్తులో అయినా ముందుండి చేస్తామని వీటన్నిటిని ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మీరు కూడా భవిష్యత్తులో మీ వంతు సహాయ సహకారాలు సమాజానికి అందించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సంస్థ సభ్యులు సాయికిరణ్, నారాయణ, ప్రదీప్, కుమార్, సురేష్, గిరిజన పాఠశాల బాలికలు ప్రిన్సిపాల్ లలిత పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...


# తిరుపతి జిల్లాను ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యం

**- రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్, తిరుపతి బోర్డు సమావేశం- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్ :




శనివారం కలెక్టర్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు జరిగిన రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ c పై బోర్డు డైరెక్టర్లతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీ సమావేశం నిర్వహించారు. cరతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ బోర్డు డైరెక్టర్ల సమీ సమావేశం నిర్వహించి తిరుపతిని ఎలక్ట్రానిక్స్, స్పేస్ మరియు అడ్వాన్స్డ్ ఎనర్జీ సిస్టమ్స్ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి బోర్డు పలు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ప్రాధాన్యత రంగాలయిన ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ మరియు అడ్వాన్స్డ్ ఎనర్జీ సిస్టమ్స్ వంటి ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డు నిర్ణయించిదన్నారు. తిరుపతి జిల్లాతో పాటు అనుబంధ జిల్లాల పారిశ్రామిక సామర్థ్యాన్ని అంచనా వేస్తూ, ఆ ప్రాంతాల్లో కూడా స్టార్టప్‌లు మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మోర్య, ఆదాని , నవయుగ, అమర రాజా కంపెనీల నుండి మరియు ఐ ఐ టి తిరుపతి బోర్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ విజ్ఞాన సమ్మేళనం







ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
"సమగ్రవికాసానికి భారతీయ చింతన" అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1250 మంది ప్రతినిధులతో జరుగుతున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం రెండవరోజు కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. వికసిత భారత్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అప్లికేషన్స్ అనే ప్రత్యేక చర్చా సదస్సుకు ఐఐటి తిరుపతి ఆచార్యులు ప్రొఫెసర్ ఏటూరు కాళిదాసు గారు సమన్వయకర్తగా వ్యవహరించగా ఆచార్య విద్యాసాగర్ ఐఐటి తిరుపతి, ఆచార్య అర్ణబ్ భట్టాచార్య ఐఐటి కాన్పూర్, డాక్టర్ మోహన్ రాఘవన్ ఐఐటి హైదరాబాద్, ఆచార్య అలోక్ ఆర్. చతుర్వేది పర్డ్యూ యూనివర్సిటీ పానలిస్టులుగా పాల్గొన్నారు. ఈ చర్చా సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్ అప్లికేషన్స్ ఏ విధంగా వికసితభారత్ సాధనలో ఉపయోగపడతాయో ఆచార్యులు ప్రామాణికంగా వివరించారు. డా. జయంత్ వసంత్ జోషీ నిర్వహించిన సైన్స్ మ్యాజిక్ షో విద్యార్థులలో కొత్త ఆలోచనల్ని రేకెత్తించింది. విజ్ఞానశాస్త్రంలోని విశేషాలను ప్రాయోగికంగా వివరిస్తూ జరిగిన ఈ మ్యాజిక్ షోలో పలు ప్రాంతాలలోని విద్యాసంస్థల నుండి విచ్చేసిన విద్యార్థులు ఆసక్తితో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి సభ్యురాలు డా. శామిక రవి విశిష్ట ప్రసంగంలో భారతదేశం యొక్క ఆర్థిక ప్రగతిని ప్రామాణికమైన గణాంకాలతో వివరించారు. 30 కోట్ల మంది ప్రజలు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకొని పేదరికం నుండి బయటపడ్డారని, ప్రసవ మరణాలు, శిశుమరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. అలాగే స్వయం సమృద్ధి కలిగిన ఆత్మ నిర్భర్ భారత్ గా భారతదేశం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. దిగుమతులు, ఎగుమతులు, నిరుద్యోగం, సంపద పంచడం వంటి పలు ఆర్థిక, సామాజిక అంశాలపై డా. శామిక రవి సాధికారికంగా వివరించారు.

ఓపెన్ సైన్స్ పబ్లిషింగ్: ఓపెన్ సైన్స్ ఎకో సిస్టమ్ ఫర్ భారతీయ జర్నల్ పబ్లిషింగ్ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భారతీయ పరిశోధన పత్రాల ప్రచురణ, ప్రామాణికత గురించి ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మాట్లాడారు. సంప్రదాయ వైద్యపద్ధతుల పరిశోధన అనే ప్రత్యేక సదస్సుకి, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ మంత్రివర్యుల ప్రసంగం. భారతీయ సంప్రదాయ వైద్య వారసత్వానికి ప్రామాణికత చేకూర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సుశ్రుతుడు, చరకుడు వంటి మహర్షులు అందించిన వైద్యవిధానం చాలా గొప్పదని అన్నారు. మహర్షులు రంగరించి మేళవించి అందించిన వైద్య విధానంలో ఉన్న విశేషాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంప్రదాయ వైద్యవిధానంలో ప్రజలకు చికిత్స చేస్తున్న సంప్రదాయవైద్యులను అభినంగించారు. ఆంధ్రప్రదేశ్ ఆయుష్ కోసం 200 కోట్లు కేంద్రప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆయుష్ కు సంబంధించిన వైద్యుల నియామకాలను కూడా త్వరలో పూర్తి చేయనున్నామన్నారు. కూడా ఔషధమొక్కల పెంపకం మరియు సంరక్షణ విషయంలో దృష్టి సారించనున్నాము అన్నారు. అలాగే సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ అండ్ నాచురోపతి ఇన్స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మంత్రిగారు సంప్రదాయవైద్యులు తెచ్చిన ఔషధ మొక్కల్ని, మూలికల్ని చాలా ఆసక్తితో వీక్షించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞానభారతి అఖిల భారత సంఘటన మంత్రి డా. శివకుమార్ శర్మ గారు ప్రసంగిస్తూ ప్రాచీన ఆధునిక విజ్ఞానాలు పరస్పర పరిపోషకాలు, పూరకాలు కావాలని ఆకాక్షించారు. సంప్రదాయవైద్యపద్ధతుల్ని గ్రంథస్థం చేసి వాటికి ప్రామాణికత చేకూరేలా చెయ్యాల్సిన అవసరం చాలా ఉందన్నారు. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కౌశల్ అనే పేరుతో కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆర్థికంగా, సామాజికంగ వెనుకబడిన గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న సహజ ప్రతిభ సామర్థ్యాలను వెలికితీయడం. విజ్ఞానం, గణితం, భూగోళ శాస్త్రం మరియు విజ్ఞాన శాస్త్రంలో భారతీయ శాస్త్రజ్ఞుల కృషి, భారతదేశంలో గల వివిధ పరిశోధన సంస్థల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ పోటీలు నిర్వహింపబడుచున్నాయి. 2018వ సంవత్సరం నుండి అనగా గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో క్విజ్ మరియు పోస్టర్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం రీల్స్ పోటీ ప్రవేశపెట్టబడింది, ఇది విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తోంది. 60,000 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ కౌశల్ పోటీలు పాఠశాల స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిల్లో మూడు స్థాయిల్లో నిర్వహించబడుతున్నాయి. పాఠశాల స్థాయి మరియు జిల్లా స్థాయి పరీక్షలు ఆన్లైన్ ప్రోక్టరింగ్ విధానంలో నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం జాతీయ స్థాయి పోటీ పరీక్షలన్నీ ఆన్లైన్ విధానంలో జరుగుతున్నందున, విద్యార్థులు ఈ విధానానికి అలవాటు పడేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భవిష్యత్ పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థం పెరుగుతోంది మరియు డిజిటల్ అవగాహన అభివృద్ధి చెందుతోంది. విద్యార్థులను ప్రోత్సహించేందుకు, జిల్లా స్థాయి విజేతలకు మొత్తం రూ. 4 లక్షలు, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ. 1.5 లక్షలు నగదు బహుమతులుగా అందజేస్తున్నారు. కౌశల్ కార్యక్రమం ద్వారా శాక్ష్మయ దృక్పథం, విమర్శాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసం విద్యార్థుల్లో పెంపొందుతోంది. కౌశల్ కార్యక్రమం యొక్క ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వైద్య, కుటుంబసంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ గారు, అతిథులుగా ఎపిసిఓఎస్‌టి మెంబర్ సెక్రటరి డా. కె. శరత్ కుమార్ గారు, ఎస్‌పిఎ అధ్యక్షులు డా. సిరికొండ రమేశ్ గారు, విజ్ఞాన భారతి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి ఆచార్య కె. సుబ్రహ్మణ్యం గారు, ఎన్ఐఎఫ్ డైరెక్టర్ డా. అరవింద్ రనాడే గారు విచ్చేశారు. భారతీ. విజ్ఞాన సమ్మేళనం కన్వీనర్ శ్రీ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్ర గారు కౌశల్ పోటీ యొక్క వివరాలను తెలియజేశారు. గ్రామీణనేపథ్యంతో ఉన్న విద్యార్థులు, గిరిజన విద్యార్థులు యొక్క ప్రతిభని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా పురస్కారప్రదానం జరిగింది. కౌశల్ కన్వీనర్‌గా డా. ఈశ్వర్ రెడ్డి గారు వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ యొక్క కౌశల్ కార్యక్రమానికి మరియు సాయంత్రం నిర్వహించినటువంటి సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ యొక్క విజ్ఞాన భారతి చేస్తున్నటువంటి విశేష కృషిని ఆయన అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన భారతి విద్యార్థుల్లో అధ్యాపకుల్లో పరిశోధకులు సైన్స్ అండ్ టెక్నాలజీ పైన చక్కటి ప్రేరణ అవగాహనను అర్పిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల మరింత కౌషలాలను సంపాదించాలని ఎంతో కృషి చేస్తున్న వివరించారు. భారతదేశం ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీలో అత్యంత ఉన్నత స్థితిలో ఉందని, ఈరోజు మనం చూసినట్లయితే భారతదేశంలో వివిధ స్కీమ్స్ స్టార్ట్ ఆఫ్ ఇండియా, సైన్స్ ఇండియా, స్కిల్ ఇండియా, కౌశల్ ఇండియా మొదలైన అనేక రంగాలలో స్కిల్స్ ప్రత్యేకంగా వృద్ధి చేస్తూ ముందుకు పోతుందని తెలియజేశారు. మనం చూసినట్లయితే భారతదేశం ఇస్రో చంద్రయాన్-3 అత్యంత విజయవంతంగా దక్షిణ్రువంలో ప్రపంచంలో ఎవరూ చేయలేనటువంటి ప్రయోగాన్ని చేసి భారతదేశ యొక్క సైన్స్ అండ్ టెక్నాలజీ సత్తాను చూపించడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్లో శత్రుదేశంలో ఉన్నటువంటి శత్రువులను టెక్నాలజీని ఉపయోగించి అత్యంత నిశ్చితత్వంతో సమాచారం తెలుసుకొని, అక్కడ వారిని ధ్వంసం చేయడానికి ఉపయోగించినటువంటి టెక్నాలజీ భారతదేశానికి ప్రతిష్ట చేకూర్చిందని వివరించారు. 2014 తెలుగు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి ఏకైక కేంద్రీయ సంస్థ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మాత్రమే ఉందని, ఈ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృతభాషను భోధిస్తూ, భారతీయ సంస్కృతి సంరక్షిస్తూ ప్రగతిపథంలో ముందుకు పోతుందని వివరించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో 15పైగా కేంద్రీయ సంస్థలు ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ ఉన్నటువంటి 2580 పాఠశాలల్లో 37వేల మంది విద్యార్థులు పాల్గొని అందులో 312 మంది విద్యార్థులు ఈ కౌశల్ కార్యక్రమానికి విచ్చేసి, అందులో విజేతలుగా నిలచిన వారికి బహుమతులు అందించడం జరిగింది. సైనింగ్ స్టార్స్ గా ప్రథమ బహుమతి పల్నాడు జిల్లా సాధించగా, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వితీయ స్థానాన్ని పొందడం జరిగింది. తృతీయ స్థానంలో కడప జిల్లా నిలచింది. వారికందరికి గౌరవ మంత్రివర్యులచే బహుమతి ప్రదానం చెయ్యడం జరిగింది. భారతీయ ప్రాచీన శాస్త్ర విజ్ఞానం ఆధునిక కాలంలో దాని సంరక్షణ చతుర్విధ పురుషార్థాలు నుండి తెలుసుకోవాల్సిన విషయాలు అనే అంశంపై శాస్త్రర్థం జరిగింది . ఈ శాస్త్రర్థానికి ఆచార్య మణి ద్రావిడ శాస్త్ర గారు, మద్రాస్ సంస్కృత కళాశాల అదేవిధంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు ఆచార్య కేఈ దేవనాథన్ గారు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ శాస్త్రర్థంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. ఎస్. ఆర్ కృష్ణమూర్తి గారు ఆచార్య కుప్ప విశ్వనాథ శర్మ గారు, డాక్టర్ ఎం పవన్ కుమార్ శర్మ గారు, డాక్టర్ జె శ్రీనివాస్ గారు బ్రహ్మశ్రీ ఎల్ సౌజన్య కుమార్ గారు పాల్గొన్నారు ప్రాచీన భారతీయ శాస్త్రలు ఆధునిక కాలానికి ఏ విధంగా ఉపయోగపడతాయో వీరు వివరించారు. చతుర్విధ పురుషార్థాలు బోధిస్తున్న విలువైన విషయాలు మనిషి యొక్క జీవితానికి ఎంతో ముఖ్యమని అవి తెలియచేసే అంశాలు ఆచరిస్తే మనిషి జీవితం ఉన్నతంగా ఉంటుంది అని వివరించారు. వివిధ విద్యాసంస్థల నుండి విద్యార్థులు విజ్ఞాన భారతి ద్వారా ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్ పో ను సందర్శించడం జరిగింది. ఈ ఎక్స్ పోలో అనేక శాస్త్ర సాంకేతిక విషయాలను తెలియజేశే వివిధ ప్రదర్శినలును పెట్టడం జరిగింది. దీని ద్వారా విద్యార్థుల్లో, పరిశోధకుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలపై శ్రద్ధను పెంచడం జరిగింది. ఖగోళ గణితవిజ్ఞానం, సిద్ధాంత-వేదాంత జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తువిజ్ఞానం, భాషావిజ్ఞానం, వ్యవసాయం, పశుపాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి మరియు వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం వంటి వివిధ అంశాలపై పరిశోధన పత్ర సమర్పణలు జరిగాయి. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో భాగంగా ఈ రోజు సాయంత్రం ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతిని ఉట్టిపడే విధంగా జరిగాయి. శ్రీ విజయ్ కుమార్ గారి మిమిక్రీ, డా. కళాకృష్ణ గారి శిష్యులైన పేరిణి పవన్ కుమార్ గారి శిష్యబృంచే నృత్యం, కేంద్రీయ విద్యాలయం తిరుపతి విద్యార్థుల నృత్య ప్రదర్శన అలాగే పద్మశ్రీ జి .పద్మజా రెడ్డి మరియు వారి బృందంచే నమామి గంగే అనే నృత్య రూపకం యొక్క ప్రదర్శన విశిష్టమైన ఆకర్షణలుగా నిలిచి ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేశాయి.

## ప్రజల ఆరోగ్యాని నిర్లక్ష్యం చేయవద్దు


- ప్రజల ఆరోగ్యాని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం
- వైద్యశాలలను సందర్శించిన టిడిపి నాయకుల బృందం
- రోగుల సమస్యలను పరిష్కరిస్తాము : టిడిపి నాయకుడు మురళి



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:
ప్రజల ఆరోగ్యాని నిర్లక్ష్యం చేయకుండా వారి ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని టిడిపి నాయకుడు మురళి( చికెన్ చిన్న) తెలిపారు. సత్యవేడులోని ప్రభుత్వ వైద్యశాలను స్థానిక టిడిపి నాయకులు శనివారం సందర్శించడం జరిగినది. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్ నాయుడు, మురళి( చికెన్ చిన్న), తులసి రామ్, దిలీప్, దయ, సునీల్ జైన్, కోనయ్య, విక్రమ్, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు హేమ భూషణ్, ధనతో కలిసి ఆసుపత్రిని సందర్శించడం జరిగినది. టిడిపి నాయకుల బృందం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యాన్ని ఆరా తీసి దీనిపై వైద్యులతో చర్చించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మురళి( చికెన్ చిన్న) మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఆసుపత్రి గోడలు రంగులు పోయి కళావిహీనంగా ఉందన్నారు. రోగుల గదులలో సరిపడా ఇన్వెర్టర్లు లేవన్నారు. రోగులకు సరైన నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ సమస్యలను త్వరలోనే చక్కదిద్ది, రోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన వసతులు,వైద్యులకు అవసరమైన పరికరాలకు సంబంధించి తగిన ప్రతిపాదన రూపొందించి సమర్పించాలని వైద్యాధికారి సాహుల్ను కోరారు. ఈ ప్రాంతంలో అధికంగా నిరుపేదలు ఉండటం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందాల్సి ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు కల్పించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన గుర్తు చేశారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను, ఏర్పాటు చేయాల్సిన వసతులుపైన వైద్యులు ప్రతిపాదన ఇచ్చినట్లయితే నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

## గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేందుకు లైన్ క్లియర్

### ఎమ్మెల్సీ బల్లి ముందు చూపుతో మంచి జరగబోతుంది




ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు నియోజక వర్గానికి సంబంధించిన పరిపాలనా అంశాల పై రాష్ట్ర శాసన మండలిలో ప్రత్యేక ప్రస్తావన చేసిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి విజ్ఞప్తి పై ప్రభుత్వం అధికారికంగా స్పందించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శి ప్రసన్న కుమార్ సూర్య దేవర గూడూరు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సిన అంశం లేదా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లా నుంచి నెల్లూరు జిల్లాకు మార్పు చేయాల్సిన అంశం పై సంబంధిత శాఖల నుండి వివరాలు సమర్పించాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని.సత్యప్రసాద్ కి అధికారిక లేఖ ద్వారా సూచించారు. ఈ అంశం పై 27-09-2025న శాసన మండలిలో జరిగిన చర్చ ఆధారంగా ప్రభుత్వ విభాగాల నుంచి సమగ్ర నివేదిక ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గూడూరు నియోజకవర్గ ప్రజల సౌకర్యం, పరిపాలనా సమర్థత, అభివృద్ధి దృష్ట్యా ఈ అంశం అత్యంత ప్రాధాన్యత కలిగినదని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతి నగరంలో డిసెంబర్ 12 13 14 తేదీలలో జయప్రదంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన టువంటి తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా నాయకత్వం.

## రీసర్వే పై రైతులకు అవగాహన సదస్సు - తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్






ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలంలోని కోడివాక గ్రామంలో శనివారం రోజు రీసర్వే పై రైతులకు అవగాహన కల్పించినట్లు వాకాడు మండల డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ తెలిపారు కోడివాక గ్రామం లోని ఎంపీపీ స్కూల్ నందు ఉదయం 10:30 గంటలకు అవగాహన సదస్సు అనంతరం మన్యాల నట్టు 29వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు జువ్వనట్టు ఎంపీపీ స్కూల్ నందు రైతులకు ఈ సర్వే అవగాహన సదస్సు అనంతరం మధ్యాహ్నం 29వ తేదీ సోమవారం రెండున్నర గంటలకు జమీన్ కొత్తపాలెం రైతులకు రీ సర్వే పై అవగాహన సదస్సు సచివాలయం నందు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ తెలిపారు తప్పనిసరిగా ఆయా ప్రాంత రైతులు హాజరుకావాలని నాలుగో విడత రి సర్వే ప్రారంభిస్తున్న సందర్భంగా రైతులు వారి సమస్యలను అధికారులకు తెలియజేయాలని ఆయన రైతులను కోరారు

## తిరుపతి డిస్టిక్ విజిలెన్స్ కమిటీ మెంబర్ గా పసల ప్రసాద్ నియమకం



ప్రజాభూమి ప్రతినిధి - నేర తిరుపతి టౌన్
తిరుపతి డిస్టిక్ విజిలెన్స్ కమిటీ మెంబర్గా నియమితులైన పసల ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరపతి కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అధికారికంగా డిస్టిక్ విజిలెన్స్ కమిటీ మెంబర్గా ప్రకటించారు. పసల.ప్రసాద్ నాంది సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి గత కొద్ది కాలంగా పేద ప్రజలకు అదేవిధంగా అనేక సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించారు అంతేకాకుండా నాంది ఫౌండేషన్ తరపున పేదలకైతేనేమి అనాధలకైతేనేమి తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేపట్టారు వాటిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి చేసిన సేవ సేవా భావాలకు గుర్తింపుగా విజిలెన్స్ కమిటీ మెంబర్లు తాను కల్పించినట్లు తెలిపారు. నిఅసలా.ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..తన పైన నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అదేవిధంగా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. నాంది ఫౌండేషన్ తరపున ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు...

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న చంద్రబాబు నాయుడికి, ప్రభుత్వానికి ప్రజలు రుణపడివుంటారు



ప్రజాభూమి ప్రతినిధి -కోట
గూడూరు నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడికి నారా లోకేష్ కి పాశిం సునీల్ కుమార్‌కి తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..నెల్లూరు జిల్లాలోనే కొనసాగించడంతో పాటు గూడూరు నియోజకవర్గాన్ని కూడా కలపాలనే కూటమి ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తున్నాం. ఈ నిర్ణయం గూడూరు ప్రజలు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ తో పాటు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజలందరిలోనూ ఆనందం నింపే విషయం. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేస్తున్న కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడుకుకి ధన్యవాదములు తెలుపుతున్నాం అని అన్నారు. గూడూరు ప్రజల యొక్క సమస్యలను అర్థం చేసుకొని గూడూరు నెల్లూరు జిల్లాలో మిలీనియం చేస్తున్నందువలన ఎమ్మెల్యేకి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు. 2024 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు, జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరచేర్చినట్టయింది. ఇలాంటి తరుణంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడంతో పాటు ఇక్కడే కొనసాగించాలనే నిర్ణయం తీవ్ర టెన్షన్ లో ఉన్న ప్రజానీకానికి బిగ్ రిలీఫ్. కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కి నారా లోకేష్ కి పాశిం సునీల్ కుమార్ కి జిల్లా ప్రజలందరూ రుణపడి ఉంటారు అని అన్నారు...

## రైతులారా..భూములను రీసర్వే చేసుకోండి

### రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు రైతుల సద్వినియోగం చేసుకోండి




ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశం పెట్టిన ఫ్రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోట మండల తాసిల్దార్



జయ జయ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దునందుకు మరియు రైతుల సమస్యలను గుర్తించి వారి యొక్క భూములను రి సర్వే చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రీ సర్వే ప్రాజెక్టును ప్రవేశ పెట్టిందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జనవరి 2 నుంచి కోట మండలంలోనీ చందోడు, గూడలి, మద్దాలి, రుద్రవరం, సిద్దవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఈ సర్వే జరుగుతుందని కావున రైతులు తమ భూములను రీ సర్వే చేయించుకుని ఎటువంటి సర్వే లోపాలు ఉన్న సరిదిద్దుకోవాలని తాసిల్దార్ కోరారు. వారి గ్రామంలో రీ సర్వే జరిగే సమయంలో ప్రతి రైతు వారి భూములకు చెందిన వివరాలను అనగా పట్టాదారు పాసు బుక్కు లేదా అనుభవం గల రసీదు ఎలాంటి భూ సంబంధిత ఆధారం ఉన్న వాటితో పాటు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ ఫోటో ఫోన్ నెంబర్ వీటిని జిరాక్స్ ల ద్వారా అందజేస్తే వారికి రీసర్వే జరుగుతుందని తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందేందుకు వీలుగలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు మండల సర్వేయర్ గోపిరెడ్డి మల్లికార్జున తదితరులు రైతులు దేశం నాయకులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, డిసెంబరు 28, 2025



## శ్రీ కృష్ణావతారంలో దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం రెండవ శనివారం సందర్భంగా శ్రీ లక్ష్మీ వృషభ చలేశ్వర స్వామివారిని శ్రీ కృష్ణావతారంలో భక్తులకు కటాక్షించారని ఆలయ ఈఓ హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రసాద్ నేతృత్వంలో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారికి సూర్యోదయానికి ముందు ప్రాతఃకాల ఆరాధన, సహస్ర నామార్చన, ధూప దీప నైవేద్యం, నక్షత్ర హారతి, కుంభహారతి, రథ హారతి, శాత్తుముర్ర, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. పూజల్లో భాగంగా శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామివారిని గజమాలలతో కృష్ణుడిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించామన్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం శ్రీ కృష్ణ నామస్మరణంతో మారుమోగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ పి.వి.రమణ, సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో శ్రీనివాస్ శ్రీనివాసు రెడ్డి పై అసత్య ప్ర చారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

### టిడిపి అధికార ప్రతినిధి డా. జీలాన్ భాషా

ప్రజాభూమి, కడప సిటీ:



కడప నగరంలో 50 లక్షల సొం త నిధులతో సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసిన ఘన చరి త్ర టిడిపి పొలిట్ బ్యూరో స భ్యుడు శ్రీనివాసరెడ్డి కుటుంబా నిది అని డాక్టర్ జీలాన్ భాషా అన్నారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా కొన్ని వందల మంది నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించిన ప్రజా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి. కొన్ని వేల మందికి తన వంతుగా కొన్ని లక్షల రూపాయలు పార్టీ సభ్యత్వ రుసుము చెల్లించి ప్ర మాద భీమ కల్పించిన ఘనత. క్రీడాకారులకు బహుమానంగా ఐదు లక్షల నగదు సొంత సొమ్ము ఇచ్చి ప్రోత్సహించినవ్యక్తి.కరెంటు ప్రమాదంతో క్షతగాత్ర లు అయినా మైనారిటీ పిల్లల కు సొంతంగా చికిత్స చేయించి న నిస్వార్ధ ప్రజా సేవకుడు ఆ యన.ఇలా అనేక ప్రజాసేవ కా ర్యక్రమాలు చేసిన మహాశయు లపై నిందారోపణలు చేయడం తగదు.కడపలో అత్యంత పార దర్శకంగా పాలన సాగించాలని గట్టి సంకల్పానికి కట్టుబడి పని చేస్తున్న ఆయన పై అసత్య ఆ రోపణలు చేయడం, వక్రీకరించి న వీడియోలను ప్రదర్శించడం అర్ధరహితం. పి 4 విధానంలో పాల్గొని సమాజంలో మార్గదర్శ కంగా నిలవాలని సంపన్న కు టుంబాలకు వారి విన్నపం.వై కాపా నాయకులు విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసు కోవాలని ఆయన అన్నారు.

## ఆకట్టుకున్న ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమం

### కళాజ్యోతి అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి రామకృష్ణ



ప్రజాభూమి, ధర్మవరంధర్మ వరం పట్టణంలోని కళాజ్యోతిలో అమర గాయకులు గాన గంధ ర్వులు పద్మశ్రీ ఘంటసాల 103 వ జయంతి సందర్భంగా సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వ హించడం మాకెంతో సంతో షంగా ఉందని కళాజ్యోతి అధ్యక్షులు నారాయణ ,కార్య దర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కళాజ్యోతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి ఈ సంగీత విభావరి కార్యక్రమంలో గాయనీ గాయకులు హరిబాబు, మాతంగి రవికుమార్, బాలం శ్రీనివాసులు, పూజారి లక్ష్మీనారాయణ, బండారు మురళి, జెల్లీ శ్రీరాములు, పులిచెర్ల శ్రీహరి, శోభారాణి, రాజేశ్వరి, బాలం జోషిత, ఆదోని జాన్.. కీబోర్డ్, మల్లికార్జున.. తబలా, వెంకటేశ్వర్లు.. ప్యాడ్ రావడం జరిగిందని, వారు ఆలపించిన ఘంటసాల పాటలు ప్రేక్షకుల్ని, అభిమానుల్ని ఎంతగానో ముగ్ధుల్ని చేశాయని తెలిపారు. ఆనాటి ఘంటసాల మనకు లేకపోవడం బాధాకర మైన, వారు పాడిన పాటలు నేటికీ చిరస్థాయిగా ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయాయని తెలిపారు. ఆ గాయకున్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని కళను మరింత అభివృద్ధి చేసే దిశలో పయనం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి సహకార దర్శి పి.అశ్వత నారాయణ, డైరెక్టర్లు మధుసూదన్, నాగరాజు తదితర సభ్యులు, అధిక సంఖ్యలో ప్రేక్షకులు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లాకు సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా చర్యలు చేపట్టాలి

### మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

### జిల్లా జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి డా.స్వామి

ప్రజాభూమి, ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం:

ప్రకాశం జిల్లాకు నాగార్జున సాగర్ జలాల సరఫరా మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సాగర్ జలాల మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నుండి విడుదలవుతున్న జలాలు జిల్లాకు తగిన స్థాయిలో రాకపోవడానికి గల కారణాలను మంత్రి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. 57 టీఎంసీల సాగర్ జలాలు జిల్లాకు రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 34 టీఎంసీల నీరు నీరు వచ్చిందని, మరో 23 టీఎంసీల నీరు అందితేసే టేల్యార్డ్ ప్రాంతాలైన సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి నియోజక వర్గాలకు నీరు అందుతుందని తెలిపారు. అలాగే 85/3 మైలు పాయింట్ వద్ద నిరంతరం 2,700 క్యూసెక్కుల నీటిని నిల్వ చేసి విడుదల చేయాలని మంత్రికి సమస్యను తెలిపారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మంత్రి స్వామి ఫోన్ ద్వారా మాట్లాడారు. జిల్లాకు సకాలంలో నీటిని విడుదల చేసేందుకు సహకరించాలని కోరారు. అలాగే పల్నాడు ఎస్ఈ వెంకటరత్నం తోనూ మంత్రి ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేసేలా మంత్రి సూచనలు చేశారు. ఈ సందర్భంగా నీటి పారుదలశాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు సమ్మర్ స్టోరేజీలు, ఇతర చెరువులను నీటితో నింపాలన్నారు. వరి, ఇతర పంటల సాగుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని డిఈలు, ఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని చంద్రబాబు దివాళా అంచున నిలబెట్టాడు



**- ఏడాదిన్నరలోనే రూ. 2.80 లక్షల కోట్ల అప్పులే నిదర్శనం : అప్పులపై వాస్తవాలు వెల్లడించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్**

ప్రజాభూమి,తాడేపల్లి:

లెక్కా జమ లేకుండా ఏడాదిన్నరలోనే రూ. 2.80 లక్షల కోట్లు అప్పులు చేసి ఏపీని సీఎం చంద్రబాబు దివాళా అంచున నిలబెట్టాడని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోయినా, రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు కూడా కనిపించకపోయినా అప్పులు మాత్రం రూ. 2.80 లక్షల కోట్లకు చేరుకున్నాయని వివరించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులకు లెక్కలుంటే చూపించాలని డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ నుంచి రూ. 18 వేల కోట్లు అప్పులు తెచ్చి కూడా మామిడి రైతులకు మద్దతు ధర కింద చెల్లించాల్సిన రూ. 260 కోట్లు కూడా ఇవ్వలేదని వివరించారు. చంద్రబాబు అప్పుల ద్వారా తెస్తున్న డబ్బంతా ఆయన బినామీల జేబుల్లోకే చేరుతోందని, అప్పులు తెచ్చిన డబ్బుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైయస్ జగన్ గారు తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొంటూ కూడా కేవలం రూ. 3.72 లక్షల కోట్లు అప్పులు చేశారని, అందులోనూ రూ. 2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని వెల్లడించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే 2.80 లక్షల కోట్లు అప్పులు చేసినా ఏ ఒక్క దానికీ బాధ్యతగా లెక్కలు చూపించడం లేదని చెప్పారు. పోర్టులు, మెడికల్ కాలేజీలు, ఇళ్ల స్థలాల పంపిణీ, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు వంటి వాటి ద్వారా వైయస్ జగన్ గారు సృష్టించిన సంపదను కూటమి నాయకులు దోచుకుతింటున్నారని పుత్తా శివశంకర్ మండిపడ్డారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... ఆ ముగ్గురు ప్రత్యేక విమానాల్లో 70 సార్లు హైదరాబాద్‌కి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరలోనే అప్పులు రూ. 2.80 లక్షల కోట్లను మించిపోయాయి. మంగళవారం వారం వచ్చిందంటే అప్పుల కోసం ఆర్బీఐ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి. బడ్జెట్ పరిధిలో చేసిన అప్పులు రూ. 1,58,880 కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తూ చేసిన అప్పులు రూ. 71,295 కోట్లు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్.. నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా అవసరం లేదంటూనే రాజధాని కోసం చేసిన అప్పు రూ. 47,387 కోట్లు. ఇంత భారీగా అప్పులు చేసి కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేసిన ఆనవాళ్లు కనిపించడం లేదు. డీఏలు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు సంగతి పక్కనపెడితే కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చడం లేదు. పదిహేనో తేదీ వచ్చినా కొన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు జమ కావడం లేదు. కానీ అప్పు చేసి తెచ్చిన ఈ డబ్బంతా ఏమవుతున్నట్టు అని ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు ఒక్కొక్కరు 70 సార్లకు మించి హైదరాబాద్‌కి ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ తెచ్చిన అప్పులతో జల్సాలు చేస్తున్నారు. ఇంకోపక్క చంద్రబాబు తన బినామీలకు రాష్ట్ర సంపదను విచ్చలవిడిగా దోచిపెడుతున్నారు. సంపద సృష్టి లేదు.. దోచుకోవడమే వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కరోనా సంక్షోభం ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ అప్పులు తీసుకొచ్చి మాజీ సీఎం వైయస్ జగన్ గారు సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఇంకోపక్క మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలు, గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, హెల్త్ క్లీనిక్‌లు నిర్మించారు. 31 లక్షల మందిపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతోపాటు వైయస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి దాదాపు 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. ఈ విధంగా రాష్ట్రంలో లక్షల కోట్ల సంపద సృష్టించారు. మొత్తంగా ఐదేళ్ల వైయస్సార్సీపీ పాలనలో రూ. 3.72 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. టీడీపీ, జనసేన, బీజేపీ, ఎల్లో మీడియా మాత్రం రూ.14 లక్షల అప్పులు చేశారంటూ దుష్ప్రచారం చేశారు. అందులో డీబీటీ ద్వారా ఏకంగా రూ. 2.73 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే వివిధ సంక్షేమ పథకాల రూపంలో జమ చేయడం జరిగింది. వైయస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 70 శాతంకిపైగా అప్పులు ఏడాదిన్నరలోనే చేశారు. మైనింగ్ ఆదాయం తాకట్టు పెట్టి రూ. 9 వేల కోట్లు అప్పు రైతులు పండించిన ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర ఇచ్చింది లేకపోయినా మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 18,700 కోట్లు అప్పులు చేశారు. మామిడి రైతులకు మద్ధతు ధర చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రూ. 260 కోట్లు చెల్లించాలి. మామిడి రైతులు మద్ధతు ధర కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా పట్టించుకున్న పాపానపోవడం లేదు. మైనింగ్ ఆదాయాన్ని ప్రైవేటు యాజమన్యాలకు కట్టబెడుతూ రూ. 9 వేల కోట్లు అప్పులు చేశారు. విమానాశ్రయాల కోసం సెంట్ భూమి కొనకపోయినా ఎయిర్‌పోర్టుల అభివృద్ధి పేరుతో వెయ్యి కోట్లు అప్పులు తెచ్చారు. ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ. 5,400 కోట్ల అప్పులు తెచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే అప్పులు ఎఫ్ఆర్‌బీఎం పరిధికి లోబడి 6.5 శాతంకి మించి వడ్డీ ఉండకూదని ఆర్బీఐ స్పష్టంగా చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఉల్లంఘించి 9.15 శాతం భారీ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చారు. వైయస్సార్సీపీ హయాంలో ఎఫ్ఆర్‌బీఎం పరిధికి లోబడి అప్పులు తెస్తే, వ్యంగ్యంగా హెడ్డింగులు పెట్టి ఎల్లో మీడియా ప్రభుత్వాన్ని తూలనాడింది. కానీ కూటమి ప్రభుత్వంలో ఏడాదిన్నరలోనే దారుణంగా అప్పులు చేస్తుంటే రుణ సమీకరణ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. తనకిష్టమైన చంద్రబాబు అధికారంలో ఉండటంతో అప్పుల వార్తలను లోపలి పేజీల్లో చిన్నవార్తగా ప్రచురించి మమ అనిపిస్తున్నారు. వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ సృష్టించిన సంపదను పంచుకుతింటున్నారు. రెండేళ్లు కూడా నిండకుండానే ఏపీని దివాళా అంచున నిలబెట్టారని పుత్తా శివశంకర్ మండిపడ్డారు.

## రక్తతర్పణలపై చంద్రబాబు వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం

**- గురివిందగింజలా చంద్రబాబు తీరు**
**- చంద్రబాబు, బాలకృష్ణ బర్త్ డేలకు చేసిందేంటి ?**
**- రక్తపాతాన్ని జగన్ ఎప్పుడూ ప్రోత్సహించ లేదు. : వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టీకరణ**
**తాడేపల్లి లోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు**
**- దేశ చరిత్రలో అత్యంత ప్రజాబలం జగన్ సొంతం**
**- జగన్ పై అభిమానంతోనే రక్తాభిషేకాలు**
**- జగన్ చేస్తే తప్పు, చంద్రబాబు చేస్తే ఒప్పు**
**- రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ జగన్ పై విమర్శలా ?**
**- ప్రతిపక్ష నేతపై ఈనాడు విషపురాతలు**
**- రాజకీయ పార్టీగా మారిన ఈనాడును బహిష్కరిస్తున్నాం: వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు వెల్లడి**

ప్రజాభూమి,తాడేపల్లి:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిస్మస్ సందర్భంగా తిరుపతిలో చేసిన వ్యాఖ్యల్ని వైఎస్సార్సీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తెలిపారు. ఈ ప్రపంచంలో తన లాంటి శాంతికాముకుడు ఎక్కడా లేనట్లుగా, గురివిందగింజ తరహాలో చంద్రబాబు వ్యాఖ్యలు ఉన్నాయన్నారు ముఖ్యమంత్రిగా రౌడీయిజాన్ని, హత్యా రాజకీయాల్ని అణచివేస్తానని చంద్రబాబు ప్రజలకు చెప్పుకోవచ్చు, కానీ చెప్పేవి శ్రీరంగ నీతులు, చేసేవన్నీ చండాలపు పనులే అన్నారు. రౌడీయిజం గురించి చెప్పినా, హత్యా రాజకీయాలకు గురించి మాట్లాడినా, విలువల రాజకీయాల గురించి చెప్పుకున్నా, ఆయన రాజకీయ ప్రయాణం మొత్తం వంచనలతో, కుటిల రాజకీయాలతో, కుళ్లు పట్టిపోయి, ఒళ్లంతా గాయాలపాలై ఉందని ఆయనే చెప్పుకున్నారని తెలిపారు. తన రాజకీయ ప్రత్యర్థులు ఏం చేసినా తప్పు, తాను ఏం చేసినా ఒప్పు అన్నట్లు ఆయన వ్యవహారశైలి ఉందని సుధాకర్ బాబు తెలిపారు. సుధాకర్ బాబు ప్రెస్ మీట్ లో ఇంకా ఏమన్నారంటే. ..దేశ చరిత్రలో అత్యంత ప్రజాబలం జగన్ సొంతంరాష్ట్రంలో రెండు, మూడు దినపత్రికలు, మూడు-నాలుగు టీవీలు చంద్రబాబుకు బాకా ఊదే కార్యక్రమమే చేస్తున్నాయి. రాష్ట్ర ప్రజలకు మేలు చేసే ఒక్క అంశం కూడా మాట్లాడరు. అందుకే జగన్మోహన్ రెడ్డి మా లాంటి వారికి నిజం ప్రజలకు చెప్పాలని సందేశం ఇచ్చారు. ఆ నిజం చెప్పేటప్పుడు సాక్ష్యం కూడా ఉండాలి. హైందవ సంప్రదాయంలో అమ్మవారికి బలులు ఇవ్వడం సహజమే. అమ్మవారికి మొక్కుకున్నప్పుడు, లేదా జాతరలలో లేదా అమ్మవారి మీద ఉన్న ప్రేమను అత్యధికంగా ప్రదర్శించడానికి, మొక్కులు తీర్చుకోవడానికి బలార్పణలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తున్న నేపథ్యంలో అభిమానులు ఎంచుకునే మార్గాలు ఈ బలిదానాలు. రాష్ట్రంలో జగన్ అభిమానులు రకరకాలుగా ఉంటారు, రాజకీయంగా, వ్యక్తిగతంగా, సిద్ధాంతపరంగా అభిమానించే ఉండే వాళ్లతో పాటు ఏ పార్టీకీ సంబంధం లేకుండా ఆయన ఏం చేసినా అభిమానించే వారు ఉంటారు. ఆయన కోసం ప్రాణాలిచ్చే అభిమానులున్నారు. ఆయన ఏం చేసినా అభిమానించేవారు, ఆయన కోసం ఏ త్యాగానికైనా సిద్ధపడే వాళ్లు ఉన్నారు. భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ సినీ నటుడికీ కూడా లేనంత ప్రజాబలం జగన్ మోహన్ రెడ్డి సొంతం. ఇది ఒక రోజుతోనో, ఒక సంఘటనతోనో, ఒక రాజకీయ చరిత్రతోనో వచ్చింది కాదు. రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా మొదలుపెట్టిన రాజకీయ ప్రయాణం అంచలంచెలుగా జగన్మోహన్ రెడ్డి అనే మహా నాయకుడిగా ఉద్భవించిన సందర్భం. జగన్ పై అభిమానంతోనే రక్తాభిషేకాలుతన నాయకుడి పుట్టినరోజు తన అభిమానాన్ని తన నాయకుడికి ప్రదర్శించడానికి ఆ అభిమాని ఎంచుకున్న మార్గం రక్తాభిషేకం. దాన్ని చంద్రబాబు తప్పుబట్టారు. ఇదేంటి, ఓ పుట్టినరోజున రక్తార్పణలు, బలులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కానీ ఆయన పుట్టినరోజున అభిమానులు ఇచ్చిన బలి అర్పణలు ఏంటో చూడాలి. (చంద్రబాబు, బాలకృష్ణ పుట్టినరోజుల సందర్భంగా రాష్ట్రంలో చేసిన రక్త తర్పణల వీడియోలు ప్రదర్శించారు) మేం ఏ రోజూ ఇలాంటి చర్యల్ని ఉన్మాదం కింద ఏరోజూ మాట్లాడలేదు. జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఏం చేసినా చంద్రబాబుకు ఎందుకో తప్పుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న అరెస్టులు, సోషల్ మీడియా మీద జరుగుతున్న దాడులు. కేవలం చేతకాని ప్రభుత్వాన్ని జాకీలు వేసి లేపే కార్యక్రమం కనిపిస్తోంది. జగన్ చేస్తే తప్పు, చంద్రబాబు చేస్తే ఒప్పుచంద్రబాబు తాను చేయాల్సిన కార్యక్రమాల్ని పూర్తిగా తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా గతంలో జగన్మోహన్ రెడ్డి పాస్టర్లందరికీ ఆర్థిక సహాయం చేశారు. దాన్ని అప్పట్లో చంద్రబాబు తప్పుబట్టారు. ఇవాళ పరమత సహనం పాటించాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవుల్ని అవమానించేలా వేడుకలు జరిపించారు. ఎవరికి భయపడుతున్నారో, ఎందుకు భయపడుతున్నారో ముఖ్యమంత్రికి తెలియదు. మతం పేరుతో, కులం పేరుతో విభజన రాజకీయాలు చేయాలనుకునే కుట్ర రాజకీయ నాయకుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తికి మా నాయకుడి గురించి మాట్లాడే హక్కు లేదు. 2019-24 మధ్య కాలంలో జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా ఏ రోజూ హత్యా రాజకీయాలు ప్రోత్సహించారా ? రక్తపాత రాజకీయాలు ప్రోత్సహించారా, బలి అర్పణలు అడిగారా ? శాంతికాముడికిగా సమాజంలోని అణగారిన వర్గాలకు పరిపూర్ణ విద్య, వైద్యం, న్యాయం అందించాలని, ప్రతీ ఒక్కరికీ హక్కులు అందించాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. కానీ ఇవాళ రెడ్ బుక్ రాజ్యాంగం తెచ్చిన ఘనులు మీరు. మీకు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదు, అందుకే కుడివైపున పవన్ కళ్యాణ్, ఎడమ వైపున బీజేపీ. పోనీ ఎవరూ లేకుండా ఎప్పుడైనా ఎన్నికల్లో పోటీ చేసిన చరిత్ర ఉందా?, జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజున రాష్ట్రం నుంచి విదేశాల వరకూ ఎంత అభిమానం చూపించారో చూశాం. మా పార్టీ క్యాడర్ కు ఆయన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఆనవాయితీ అయితే, ఇవాళ వ్యాపారస్తులు, మహిళలు రోడ్లపైకి వచ్చి క్రాకర్స్ కాల్చారు, జై జగన్ నినాదాలతో మార్మోగించి పది కాలాలు జగన్ చల్లగా ఉండాలని దీవించారు. చంద్రబాబు అయినా, ఆయన కుమారుడు లోకేష్ అయినా అలా ఉండాలి. ప్రతిపక్ష నేతపై ఈనాడు విషపురాతలుఇవాళ మీ జేబు సంస్థ అయిన ఈనాడు రాతల్ని ఎలా చూడాలి?, ప్రజాబలంతో ముఖ్యమంత్రి అయి, అవకాశం ఉన్నంతవరకూ ప్రజలకు మేలు చేసి, ఇవాళ మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న ప్రతిపక్ష నాయకుడి మీద ఈనాడు విషపు రాతలు రాస్తోంది. ప్రైవేటు మెడికల్ కాలేజీలు వద్దు ప్రభుత్వ కాలేజీలే ముద్దు అంటూ కోటి సంతకాలు వచ్చినా మీకు సిగ్గు రాలేదు. పైత్యం దిగలేదు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం ఉంటుందా ఈ ప్రపంచంలో. ప్రజల పక్షాన పోరాడే నాయకుడు ఓవైపు ఉంటే మీ రాతలు పతాక స్థాయికి చేరారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే మనకు ఆస్తులు పెరుగుతాయి, పది స్టూడియోలు పెట్టుకోవచ్చు, విదేశాల్లో ఆస్తులు సంపాదించుకోవచ్చు, స్విస్ బ్యాంకుల్లో డబ్బులు దాచిపెట్టుకోవచ్చని అనుకుంటున్నారు. అయినా తృప్తిలేదు.. అణగారిన వర్గాలకు మేలు చేసే ముఖ్య మంత్రిగా తాను పరిపాలించిన రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు తెచ్చిన రాజశేఖర్ రెడ్డి కుమారుడి గురించి ఒక్క మంచి వార్త మీరు రాశారా ?, నువ్వు దిగిపో, చంద్రబాబు నాయుడు ఎక్కాలి, ఎందుకంటే ఇవాళ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి. రాజకీయ పార్టీగా మారిన ఈనాడును బహిష్కరిస్తున్నాంఈనాడు దినపత్రికలో ఓ వ్యాసకర్త ఇలా రాసి ఉంటే మాకు బాధ కలిగేది కాదు. ఎందుకంటే వారు రాజకీయ నాయకులు, వారిని మేం రాజకీ యంగా ఎదుర్కొంటాం. కానీ ఈనాడు స్వయంగా రాజకీయపక్షంగా మారిపోయింది. ఇది ఈనాడు కాదు, ఇది తెలుగుదేశం నాడు. ఈనాడు దినపత్రిక చంద్రబాబు నాయుడు జేబు సంస్థ. అందుకే జగన్ ప్రేమికులకు ఈనాడును బహిష్కరిద్దామని పిలుపునిస్తున్నాం. చంద్రబాబు రాత్రి చెప్పింది పగలు పేపర్ లో రాస్తారు, చంద్రబాబు తప్పులన్నీ ఒప్పులుగా రాస్తారు, రాష్ట్రంలో 80 శాత మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేదలు అత్యధికమంది ఉచితంగా వైద్యం పొందే వైద్యశాలల్ని చంద్రబాబు కుటిలరాజకీయాలతో ప్రైవేటీకరణ చేస్తుంటే ఈనాడు పత్రిక వంతపాడుతోంది కాబట్టి బహిష్కరించి తీరాల్సిందే. పీపీపీ విధానం వద్దని మేం అంటుంటే, ఈనాడు ఆ విధానం కావాలంటోంది. చంద్రబాబు ఓ రాజకీయ నాయకుడు, ఆయనకు ఓ రాజకీయ పార్టీ ఉంది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి, మాకు రాజకీయ ప్రత్యర్థి కాబట్టి అతను అనడంలో తప్పులేదు. కానీ ఈనాడు న్యూట్రల్ జర్నలిజం పేరుతో వేసుకున్న ముసుగు తీసేసింది. ఈనాడు ఈ రోజువరకూ న్యూట్రల్ జర్నలిజం పేరుతో, నైతిక విలువల పేరుతో చేసిన డ్రామాల్ని ఇవాళ నిస్సిగ్గుగా రాజకీయపక్షంగా మారిపోయింది. చంద్రబాబు, బీజేపీ, జనసేన తరహాలో ఈనాడు కూడా పత్రిక కాకుండా రాజకీయ పార్టీగా మారింది. ఈనాడులో రాసే వార్తలన్నీ రాజకీయ వార్తలే. అవన్నీ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకమే. ఈనాడు సిద్ధాంతాలకు వ్యతిరేకం. తెలుగుదేశం పత్రిక అయిన ఈనాడును చీల్చి, కాల్చి, నా ఉక్రోషం చెప్పుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయట్లేదు. అనంతరం మీడియా ప్రశ్నలకు సమాధానాలిస్తూ టీజేఆర్ సుధాకర్ బాబు .. రేపు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయం. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మాటలు విని బిడ్లు వేస్తారో తాను ముఖ్యమంత్రి కాకనే వాటిని రద్దు చేస్తాం, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాను, అది ప్రజలకు సంబంధించి ఆస్తి అని చెప్పారు. అందులో ఎలాంటి అనుమానం లేదు. దానికి భయపడి ఆగారా, వీళ్లు కమిషన్లు ఎక్కువ అడిగితే ఆగిపోయారా, ఎందుకు బిడ్లు వేయలేదో మాకు తెలియదు. ఇంత భారీ మెజార్టీ వచ్చిన టీడీపీ తీసుకున్న ఓ విధానానికి మద్దతుగా బిడ్లు పడలేదు. అవి ఎందుకు పడలేదో వాళ్లు ఆలోచించుకోవాలి. ఇది జగన్మోహన్ రెడ్డి విజయం, సమాజ విజయం, కోటి సంతకాలు సేకరించిన వారి విజయం.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677


## పల్లంకుర్రులో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బుచ్చిబాబు



ప్రజాభూమి ప్రతినిధి-కాట్రేనికోన

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నా మని అందులో భాగంగా పల్లంకుర్రు గ్రామంలో ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ ఉప కేంద్రం వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాలకు విద్యుత్ వోల్టేజీ సమస్యలు తీరతాయ న్నారు. అలాగే ప్రజలకు భవిష్యత్తులో నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బుచ్చి బాబుతో కలిసి కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## విజయసారథికి ఘనసత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక హరివిల్లు స్వఛ్ఛంద సేవా సంస్థ, పెన్షనర్స్ సంఘ సంయుక్త ఆధ్వర్యంలో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ బి. విజయసారధిని శనివారం కమీషనర్ చాంబర్ నందు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సత్కారసభకు హరివిల్లు అధ్యక్షులు వంగా నరసింహారావు అధ్యక్షత వహించగా, హరివిల్లు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగా నరసింహారావు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్న స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిర్మల రామానాయుడు ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా వృత్తిపట్ల అంకిత భావం కలిగిన అధికారులను నియమించడం పట్ల హర్షం వ్యక్తం రూ.సేవలను కొనియాడుతూ, విధులపట్ల చిత్తశుద్ధి, అంకితభావంతో నీతి నిజాయితీగా సేవలందించే అధికారులు చాలా అరుదుగా కనిపిస్తారని, కమిషనర్ విజయసారథి పాలకొల్లు పట్టణంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మంచి అధికారులను నియమించినందుకు మంత్రి రామానాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. , ప్రధాన సమస్యలపై కమిషనర్ విజయ సారథి స్పందిస్తున్న తీరును ప్రశంసిస్తూ కమిషనర్ చేస్తున్న సేవలను కొనియాడారు. పెన్షనర్స్ సంఘ ప్రతినిధులు ఐ. సాంబశివరాజు, పసన్మాన గ్రహీత కమిషనర్ విజయ సారథి మాట్లాడుతూ మంత్రి రామానాయుడు సూచనల మేరకు పురప్రజలు, కార్యాలయ సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తున్నామని పురపాలక సంఘ అభివృద్ధికి మరింతగా సేవలందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని, ఇటువంటి సత్కారాలు అందుకోవడం వల్ల సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని విజయసారథి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కే.వీరబ్రహ్మం, టిపిఎస్ శివాల శ్రీవెంకట త్రినాధరావు, ఆర్.ఐ బదరీనాథ్, చవాకుల చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ చవాకుల సూర్య నరేష్ బాబు, దోనె సత్యనారాయణ( పూల నాయుడు), డి. అశ్వినీ కుమార్, డి.రామకృష్ణ రాజు, బోణం వెంకటనారాయణరావు, చోడిశెట్టి బారిష్టర్, చోడిశెట్టి రవిశంకర్, చేగొండి రంగారావు, గెద్దాడ ఫణీంద్రుడు, బేరం శ్రీరామచంద్రమూర్తి , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

తాడిచర్ల గ్రామంలో ఇటీవల రోడ్ ప్రమాదం లో మరణించిన వైసీపీ యూత్ లీడర్ కొప్పుల రాజేష్ కుటుంబ సభ్యులు ని పరామర్శించిన చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు.వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు,తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవి కుమార్, చింతలపూడి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు, కామవరపుకోట టౌన్ మాజీ ప్రెసిడెంట్ నానాది సాగర్,వైసీపీ మండల ఉపాధ్యక్షులు మేడంకి చిన్న,,మండల యస్సి సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్దిరాజు, మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మేడంకి బుజ్జి, మండల వాలంటీర్ సంఘం అధ్యక్షులు వనం గోపి, సీనియర్ యూత్ నాయుకులు గుమ్మడి శ్రీను, తాడిచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు మిడతా మారయ్య,పార్టీ సీనియర్ నాయుకులు మద్ది రామయ్య, పండు, మంగరాజు,అచ్చియ్య, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు..

## వైద్యునిగా స్థిరపడి ప్రజాసేవ చేయడమే లక్ష్యం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని సగ్గూరు గ్రామానికి చెందిన ఈడుపుగంటి ప్రసాద్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ కాలేజీలో కన్వీనర్ కోటాలో మెడికల్ సీటు సాధించిన సందరర్భంగా ప్రాథమికోన్నత పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కే.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గంట సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ తమ మానవతా ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. వైద్యులు డాక్టర్ సంధ్య, డాక్టర్ మంజుల, పంచాయతీ సెక్రటరీ లక్ష్మి, అర్చకులు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు చౌటపల్లి సురేష్ తదితరులు పాల్గొని ప్రసాద్ కుటుంబానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూపేదల కష్టాలు తెలిసిన తనకు మంచి వైద్యుడిగా మారి ప్రజాసేవ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## రూ.70 లక్షలు నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి

-సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో రూ. 70 లక్షల నిధుల తో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తి చేసినట్లు సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో సర్పంచ్ పెద్దిరాజు మాట్లాడారు. బీసీ కాలనీలో రూ.40లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సిమెంట్ రహదారులు రూ.30 లక్షల నిధులతో నిర్మానాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జనజీవన్ మిషన్ కింద వచ్చిన నిధులు రూ.1.20 కోట్లతో రక్షిత మంచినీటి పథకం ఓ హెచ్ ఆర్ ట్యాంక్ నిర్మాణం పనులు పూర్తి కా వచ్చాయని ఇంకా మైక్రో పుల్లర్స్ పనులు మిగిలేయని అవి పూర్తి అయితే ఎస్సీ దళిత కాలనీకి కూడా పూర్తిస్థా యి లో మంచినీటి సరఫరా అందించడం జరుగుతుందని సర్పంచ్ పెద్దిరాజు వివరించారు.

## రెండు దశాబ్దాల్లో ఐదు రెట్లు పెరిగిన పోలవరం ప్రాజెక్ట్ అంచనాలు

### రూ. 52000 కోట్లు అదనపు వ్యయానికి బాధ్యులు పాలకులా, అధికారులా, కాంట్రాక్టర్లా



ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు

తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలకు లక్షలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు, విశాఖపట్నం కూడా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి ప్రయోజనం చేకూరే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంచనా వ్యయం అంతకంతకు దారుణంగా పెరిగి పోయింది. ప్రజల సొమ్ము ఎన్ని వేల కోట్లుఅయినా పోతే పోనీ మన కేంటి బాధ అన్నట్టు గా మారింది పోలవరం ప్రాజెక్ట్ పరిస్థితి.మొదట్లో అనగా 2005-06 సంవత్సరాలకు రూ.10, 151 కోట్లు అంచనాలు అయితే ప్రస్తుతం అనగా రెండు దశాబ్దాలు తర్వాత ఏకంగా రూ.52,285 కోట్లు అదనంగా పెరిగిపోయి ఇప్పుడు రూ. 62,436 కోట్లకు పెరిగిపోయింది.అదనపు వ్యయం రూ. 52,285 కోట్లు ప్రజా సొమ్ము దూబరాకు బాధ్యుల పై చర్యలు ఏవి?పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2005లో రూ. 10,151 కోట్లతో బాధ్యతగా పూర్తి చేస్తే ప్రజల సొమ్ము రూ. 52,285 కోట్లు అదనంగా దుబారా ఖర్చు అయ్యేది కాదని ఇంత పెద్ద మొత్తంలో అదనంగా అయ్యే ఖర్చుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు బాధ్యుల, అధికారులు బాధ్యుల, లేక కాంట్రాక్టర్లు బాధ్యుల అంటూ ప్రజల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి.నిక్కర్చిగా నిదులిచ్చి, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటే నిర్మానాలు పూర్తయ్యేవి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిక్కర్చిగా నిధులు విడుదల చేసి పనులు నిర్నిత గడువులో పూర్తి చేయని కాంట్రాక్టర్ల ను, బ్లాక్లిస్టులో పెట్టి, రెట్టింపు అప రాధ రుసుం వసూలు చేస్తే నిర్నీత కాలంలో పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని, నిధులు అదనం గా అయ్యేవి కావని పలువురు అంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున నిధులు అదనపు వ్యయం కావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులే కాదు, అధికారులు, కాంట్రాక్టర్లు కూడా ఓ రకంగా బాధ్యులేనని మరికొందరు ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలకులు, అధికారులు, కాంట్రాక్టర్లు బాధ్యతలు పూర్తిస్థాయిలో గుర్తెరిగి మళ్లీ రూ.లక్ష కోట్ల రూపాయలకు చేరకుండా అనుకున్న ప్రకారం 2027 సంవత్సరం దాటకుండా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పోలవరం ఆర్ అండ్ ఆర్ భూసేకరణకు

## భూమి గుర్తింపు పనులు నెలరోజుల్లోగా పూర్తిచేయాలి

- జిల్లాలో వివిధ ప్రోజెక్టుల భూసేకరణ పీసా కమిటీ ఆమోదం తీసుకోవాలి
- పోలవరం ఆర్ అండ్ ఆర్, జాతీయ రహదారులు భూసేకరణలపై అధికారులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పోలవరం ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కు భూమి గుర్తింపు పనులు నెలరోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం సాయంత్రం పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం, సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటు నిమిత్తం భూ సేకరణ పై అధికారులతో జూమ్ కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, కాలనీల నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ఇంకా సేకరించవలసిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. భూసేకరణకు సంబంధిత గ్రామాలలో పీసా కమిటీ సమావేశాలు నిర్వహించి ఆమోదం తీసుకోవాలని, ఆమోదం అనంతరం భూసేకరణ ప్రకటనలను విడుదల చేయాలనీ, ప్రక్రియను నెల రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. మోదెల గ్రామంలో సెల్ ఫోన్ టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దొరమామిడి గ్రామంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ గ ృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎన్ .హెచ్. 165, గ్రీన్ ఫీల్డ్ హై వే , జీలుగుమిల్లి- పట్టిసీమ, ,పెదన-లక్ష్మీపురం 216-హెచ్ రహదారి, పట్టిసీమ-గూటాల రహదారుల భూసేకరణ పై, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏలూరు జిల్లాలో చేపట్టే భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబందించి కోర్ట్ లలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఐటిడిఏ పీఓ రాములు నాయక్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు యం. అచ్యుత అంబరీష్, రమణ, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు, జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ,తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని

## ముగ్గురు యువకుల దుర్మరణం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా భీమడోలు మండలం తిమ్మాపురం గ్రామం వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మ ృతి చెందారు. భీమడోలు పోలీస్ స్టేషన్ నుంచి అందిన సమాచారం మేరకు ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన మానరాజు చరణ్ కుమార్ 26 సం" సయ్యద్ రఫీ19 సం" కొయ్యగూర శ్రీరామ్ 22 సం" ముగ్గురు కలిసి తిమ్మాపురం నుంచి ఏలూరు పువ్వుల అలంకరణ సామాగ్రి కొనుగోలు నిమిత్తం వస్తున్న సమయంలో మ ృత్యువాత పడ్డారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న భీమడోలు పోలీసులు సంఘటనకు వచ్చి మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో అప్పటిదాకా తమతో కలిసి ఉన్న యువకులు రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. చేతికి అంది వచ్చి చేదోడు వాదోడుగా ఉంటున్న సమయంలో తమ బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు పడుతున్న బాధను ఓదార్చడం గ్రామంలో ఎవరి తరం కావడం లేదు. తమ బిడ్డల మరణాలకు సంబంధించి పూర్తి న్యాయం చేయాలని మృతుల తల్లిదండ్రులు పోలీసులను కోరుకుంటున్నారు.

## విద్యుత్ సరఫరా తాత్కాలిక అంతరాయం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అగిరిపల్లి గ్రామ పరిధిలో కొత్త లైన్ ఏర్పాటు మరియు లైన్ సరిదిద్దే పనుల కారణంగా అగిరిపల్లి, చిన్న అగిరిపల్లి, తోటపల్లి, సింగన్నగూడెం గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ పఠాన్ మస్తాన్ ఖాన్ తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ పనులు చేస్తున్నామని, పనులు పూర్తయ్యాక సరఫరా వెంటనే పునరుద్ధరిస్తామని తెలిపారు. తాత్కాలిక అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ పర్యాటక రంగంపై కోనసీమకు చోటు కల్పిస్తాం

- కేరళ తరహాలో టూరిజం అభివృద్ధికి కృషి.
- గత ఏడాది కన్నా ఘనంగా డ్రాగన్ పడవ, ఈత, ముగ్గుల పోటీలు - కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



ప్రజా భూమి ప్రతినిధి-ఆత్రేయపురం

ఆత్రేయపురం - కేరళ తరహా అందాలు ప్రతిబింబించే కోనసీమ ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటకుల ద ృష్టికి తీసుకువెళ్లడం కోసం డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, గాలి పటాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆత్రేయపురంలో జరిగిన పోటీలకు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఏడాది కన్నా పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆత్రేయపురంలో తాడిపూడి, లొల్ల లాకుల వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అసోసియేషన్, రాష్ట్ర టూరిజం డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదావరి, వశిష్ట నదుల మధ్యలో ఉన్న ఈ ప్రాంతంలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం పరంగా అభివ ృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు, పిల్లలు అందరూ పాల్గొనేలా ఆత్రేయపురం ఉత్సవంలా జరిపిస్తామన్నారు. లొల్లలాకుల వద్ద ఆత్రేయపురం పూతరేకులు, పచ్చళ్ళు, పిచ్చుకగూళ్ళు, పాలకోవా, మామిడి తాండ్ర మొదలైన స్థానిక రుచులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. ప్రఖ్యాత కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కేంద్రంగా టెంపుల్ టూరిజం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కుసంపూడి రామకృష్ణంరాజు, చిలువూరి సతీష్ రాజు తదితర కూటమి నాయకులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.



## పాండురంగనిగా లక్ష్మినారాయణ స్వామి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాస వ్రతమహోత్సవముల లో భాగంగా పన్నెండవ రోజున ఆలయ అర్చకులు కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని పాండురంగుని గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు మల్లవోలు సురేష్, గోనేటి నాగ లీల మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీ స్వామి వారి 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయనతో పాటు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి పాలక మండలి చేపడుతున్న చర్యలను అభినందించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కోనసీమ కలెక్టరేట్ కు తరలి వెళ్లిన నేతలు.




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలోనే కొనసాగించాలని, డివిజన్ అస్తిత్వాన్ని కాపాడాలని,ప్రజల సంకల్పాన్ని నీరుగార్చే కూటమి ప్రభుత్వ నిర?యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామంటూ సిపిఐ, ఎం ఎల్ న్యూడెమోక్రసీ అమలాపురం స్థానిక కలెక్టరేట్ వద్ద సిపిఐ (ఎం– ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, పార్టీ నేతలు అమలాపురం కలెక్టరేట్ కు తరలి వెళ్లారు. రామచంద్రపురం నియోజకవర్గం అఖిలపక్ష జేఏసీ, పీ.డీ.ఎస్.యూ ,ఏ. ఐ. కె. ఎం. ఎస్, ఐ.ఎఫ్.టీ.యూ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో– కన్వీనర్, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఉమ్మడి తూ గో జిల్లా ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం, పీ డీ. ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్, బి.ఎస్.పి కాకినాడ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూనేడు రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ విధానాలు, సంస్కరణలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం కాకుండా, వారి మీద మరింత భారం మోపుతూ దోపిడిని కట్టుదిట్టం చేస్తున్నాయి. 'అభివృద్ధి' అనే ముసుగులో జిల్లాల పునర్విభజన చేయడం వల్ల ప్రజల మధ్య అనేక చీలికలు, అయోమయం, పరిపాలనా సమస్యలు తీవ్రమయ్యాయిని దుయ్యబట్టారు.ఈ నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలపడం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్యగా తాము ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కొత్త రేషన్ కార్డుఉంటే ఉచిత గ్యాస్ కనెక్షన్ పోందవచ్చు.

### –బీజేపీ నేతలు చేతుల మీదుగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి గ్యాస్ కనెక్షన్ లేకపోతే ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందవచ్చునని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. కాజులూరు మండలశాఖ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ నిర్వహించారు . స్థానిక శాసనసభ్యులు కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ పిలుపు మేరకు, గత రెండు వారాల క్రితం రామచంద్రపురం నియోజకవర్గం సత్యవాడ గ్రామంలో వాసంశెట్టి సత్యం చేతుల మీదగా ఈ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని ముఖ్య అతిథిగా విచ్చేసిన వీరబాబు పేర్కొన్నారు, ఆయన ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ లో చేతుల మీదుగా మహిళలకు ఈ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు .అలాగే కొత్త రేషన్ కార్డు కలిగి ఉండి ఎవరికైనా గ్యాస్ కనెక్షన్ లేకపోతే ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లు పొందడానికి అవకాశం ఉందని ప్రతి ఒక్కరి అవకాశం వినియోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# మోహన్ రంగా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

- వంగవీటి రాధా.
- స్వచ్ఛందంగా విగ్రహాలు పెట్టడం గర్వంగా ఉంది.
- నేటికీ ఆయన పేరు చెప్పి కార్యక్రమాలు చేయడం నిదర్శనం.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత వంగవీటి మోహన రంగా స్ఫూర్తితో మనమంతా ముందుకు వెళదామని రంగా తనయుడు వంగవీటి రాధా పేర్కొన్నారు. ఈ మేరకు కాజులూరు మండలం జగన్నాథగిరిలో వంగవీటి మోహన్రంగా వర్ధంతి సందర్భంగా గ్రామంలో రంగా అభిమానులు ఏర్పాటు చేసిన రంగా నిలువెత్తు విగ్రహాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ రంగా అభిమానులు ఆయన మీద అభిమానంతో రంగా పేరుమీద ఊరు ఊరు విగ్రహాలు పెట్టి నివాళులర్పిస్తున్నారని నేటికీ ఆయన పేరు మీద కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉందన్నారు. ఇక్కడ అభిమానులు స్వఛ్ఛందంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన చేతుల మీదగా ఆవిష్కరింప చేయడం ఆనందంతోపాటు తృప్తినిచ్చిందన్నారు. సామాజిక న్యాయం కోసం పేదల హక్కుల కోసం రంగా చేసిన పోరాటం ఎప్పటికీ సూర్తిదాయకమనే అని అన్నారు .ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే నిజమైన నివాళి అని రాదా పేర్కొన్నారు. అంతకుముందు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ కార్యక్రమానికి విచ్చేసి వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, వాసంశెట్టి సత్యం, యాళ్ళ సత్తిబాబు, చిక్కాల దొరబాబు, దుగ్గిన బాబ్జి, అద్దంకి వీరబాబు, ఏసుదాసు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జగన్నాథగిరి సొసైటీ చైర్పర్సన్ కొండమూరి సత్యనారాయణ, అంగర కృష్ణ, కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ,పేపకాయల బాబ్జి ,యాళ్ల చంద్రశేఖర్ , ఆయా గ్రామాల అభిమానులు, గ్రామంలో రంగా అభిమానులు, గ్రామస్తులు భారీఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## అన్నదానం ట్రస్ట్‌కు రూ. లక్ష విరాళం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

విశాఖపట్టణానికి చెందిన దివంగత కవి కొండల వెంకట్రావు పేరుమీద ఆయన సతీమణి కవి కొండల అప్పలనర్సమ్మ ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ. 1,00,000/– రూపాయలు విరాళంగా అందజేశారు . ఈమేరకు శనివారం ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని దాతకి కృతజ్ఞతలు తెలిపి స్వామివారి, అమ్మవారి ఫోటో ప్రసాదం అందజేసారు.

# ఐసిడిఎస్ సేవలను మరింత బలోపేతం చేస్తూ డిజిటల్ పాలన దిశగా కీలక అడుగు

- ఐసిడిఎస్ సిబ్బందికి 5జీ మొబైల్ ఫోన్లు, మెడికల్ కిట్స్ పంపిణీ
- మంత్రి కందుల దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

రాష్ట్రంలో పిల్లలు, గర్భిణీ మహిళలు, బాలింతలు, వితంతువులు సమగ్ర సంరక్షణ పొందేలా సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐ సి డి ఎస్)ను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి వర్యులు కందుల దుర్గేష్ గారు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా ఐ సి డి ఎస్ సేవల నాణ్యతను పెంచే లక్ష్యంతో ఐ సి డి ఎస్ సిబ్బందికి అత్యాధునిక 5జీ మొబైల్ ఫోన్లు అందజేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఐ సి డి ఎస్ అనేది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాల ఆరోగ్యం, పోషణ, విద్యకు పునాది అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.ఈ పథకం ద్వారా 0–6 సంవత్సరాల పిల్లలకు పోషణ, ఆరోగ్య సంరక్షణ, ప్రీ–స్కూల్ విద్య ,గర్భిణీ మహిళలు, బాలింతలకు పోషకాహారం, వైద్య పర్యవేక్షణ వితంతువులు, ఆర్థికంగా బలహీన మహిళలకు సామాజిక భద్రత అందుతున్నదని తెలిపారు. 5జీ మొబైల్ ఫోన్లు – సేవల వేగం, పారదర్శకత కోసం ఐ సి డి ఎస్ సిబ్బందికి 5జీమొబైల్ ఫోన్లు అందజేయడం సేవలను డిజిటల్, పారదర్శకంగా మార్చే దిశలో కీలక నిరయం అని మంత్రి కందుల అన్నారు.ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో ఉన్న 211 మంది అంగన్‌వాడీ టీచర్లకు, 8 మంది సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది అని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్ విజన్లో భాగంగా ఫీల్డ్ స్థాయి నుంచి నేరుగా ప్రభుత్వానికి రియల్ టైమ్ డేటా ప్రీ–స్కూల్ పిల్లల హాజరు, అభివృద్ధి వివరాల డిజిటల్ నమోదు కుటుంబాల సమగ్ర డేటా సేకరణ ఐ సి డి ఎస్ సిబ్బందికి మధ్య వేగవంతమైన కమ్యూనికేషన్ సాధ్యమవుతుందని తెలిపారు. మెడికల్ కిట్స్ పంపిణీ – ప్రాథమిక ఆరోగ్య భద్రత సమగ్ర శిశు అభివృద్ధి పథకంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్స్ పంపిణీ చేయడం ద్వారా పిల్లలు, గర్భిణీ మహిళల ఆరోగ్యాన్ని ప్రారంభ దశలోనే పర్యవేక్షించవచ్చని మంత్రి దుర్గేష్ తెలిపారు. దీనివల్ల పోషక లోపాలు, రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. డిజిటల్ యాప్స్ ద్వారా ఆరోగ్య పర్యవేక్షణ ప్రభుత్వం అమలు చేస్తున్న బాల సంజీవని మొబైల్ యాప్ పోషన్ ట్రాకర్ మొబైల్ యాప్ ద్వారా పిల్లలు, మహిళల ఆరోగ్యం, పోషణ స్థితిని నిరంతరం డిజిటల్‌గా ట్రాక్ చేస్తున్నామని తెలిపారు. ఈ డేటా భవిష్యత్ విధాన నిర్ణయాలకు కీలకంగా మారుతుందని మంత్రి పేర్కొన్నారు.ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ( పి ఎం ఎం వి వై ) కింద మొదటి ప్రసవానికి 5,000/– ,రెండవ ప్రసవానికి బాలిక పుడితే 6,000/–ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ పథకం ద్వారా తల్లుల పోషణ మెరుగుపడటంతో పాటు, బాలికల జననానికి ప్రోత్సాహం లభిస్తున్నదన్నారు.డిజిటల్ సాంకేతికతను మానవీయ దృక్పథంతో మిళితం చేసి ఐ సి డి ఎస్ సేవలను మరింత ప్రభావవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ చర్యలు రాష్ట్రాన్ని బాలలు, మహిళల సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిపే దిశగా కీలక అడుగు అని అన్నారు ,ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఆశా రోహిణి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి చేతికి పని ఇవ్వండి పనికి పూర్తి వేతనం ఇవ్వండి

### పి సి సి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎ ను రద్దు చేయడానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఒక ఆందోళనకరమైన మరియు ఉద్దేశపూర్వక చర్య తీసుకుంది. ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు. ఇది ఒక చారిత్రాత్మక, హక్కుల ఆధారిత ప్రజా చట్టాన్ని బలహీన పరచడానికి మరియు భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును, విలువలను తొలగించడానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ.ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఏ పోరాటం నుండి పుట్టింది మరియు "ప్రతి చేతికి పని ఇవ్వండి, పనికి పూర్తి వేతనం ఇవ్వండి" అనే నినాదంతో ఇది గ్రామీణ భారతీయులకు పనిని డిమాండ్ చేసే చట్టపరమైన హక్కును హామీ ఇచ్చింది.గ్రామీణ భారతదేశం అంతటా 100 రోజుల ఉపాధిని నిర్ధారించింది, వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసింది, మహిళలు మరియు భూమి లేని వారికి సాధికారత కల్పించింది మరియు అమలు చేయగల హక్కుల ద్వారా శ్రమ గౌరవం నిలబెట్టింది.బీజేపీ ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎ ను ఎలా బలహీన పరుస్తోంది మహాత్మా గాంధీ పేరును తొలగించడం చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశ్యంతో తీసుకున్న నిరయం తీవ్రమైన సైద్ధాంతికమైనది. గాంధీజీ శ్రమ గౌరవానికి, సామాజిక న్యాయానికి మరియు అత్యంత పేదల పట్ల రాజ్యం యొక్క నైతిక బాధ్యతకు ప్రతీక. ఈ పేరు మార్పు బీజేపీ–ఆర్ఎస్ఎస్‌లకు గాంధీజీ విలువలతో ఉన్న దీరకాలిక అసౌకర్యం మరియు అపనమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది మరియు ప్రజల కేంద్రీకృత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న సంబంధాన్ని చెరిపివేయడానికి చేసిన ప్రయత్నం.ఉపాధి హామీని నాశనం చేయడం ప్రతిపాదిత కొత్త బిల్లు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఏ అందించిన పని హక్కును రద్దు చేస్తుంది. ఇది డిమాండ్ ఆధారిత, చట్ట బద్ధమైన హక్కు స్థానంలో కేంద్రం నియంత్రించే పథకాన్ని ప్రవేశపెడుతుంది, ఇది అమలు చేయగల ఉపాధి హామీని, సార్వత్రిక కవరేజీని మరియు ప్రజలకు అత్యంత అవసరమైన ప్పుడు పని కల్పిస్తారనే హామీని ఇవ్వదు. వాస్తవానికి, పని హక్కును చంపే స్తున్నారు.కేంద్ర ప్రభుత్వ బాధ్యత ఉపసంహారణ ఎం జి ఎన్ ఆర్ ఈ జీఏ పథకం వేతనాల నిధుల కోసం కేంద్ర ప్రభుత్వమే ప్రాథమిక బాధ్యత వహించేలా నిర్ధారించిందితద్వారా దీనిని నిజమైన జాతీయ ఉపాధి హామీ పథకంగా మార్చింది. కొత్త బిల్లు ఈ బాధ్యతను ఉపసంహా రించి, భారాన్ని రాష్ట్రాలపైకి మారు స్తుంది, కేటాయింపులపై పరిమితులు విధిస్తుంది మరియు డిమాండ్ ఆధారిత కార్యక్రమం యొక్క మూలాలనే బలహీనపరుస్తుంది. ఇది సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుంది మరియు ఆర్థిక పరిమితుల కారణంగా పని డిమాండ్‌ను అణచివేయడానికి రాష్ట్రాలను బలవంతం చేస్తుంది.గాంధీజీ వారసత్వం, కార్మికుల హక్కులు మరియు సమాఖ్య బాధ్యతపై జరిగిన ఈ ఉమ్మడి దాడి, హక్కుల ఆధారిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేసి, దానిని కేంద్రం నుండి నియంత్రించబడే దాతృత్వ సంస్థతో భర్తీ చేయడానికి బిజెపి– ఆర్ఎస్ఎస్ పెద్ద కుట్రను బహిర్గతం చేస్తుంది.

ఇది ఆయన పేరు మరియు విలువల తొలగింపుకు ప్రతి ఘటనను సూచిస్తుంది మరియు కొత్త చట్టం కోట్లాది మంది లబ్ధిదారులపై ఎలా ప్రభావం చూపుతుందో హైలైట్ చేస్తుంది.

సామాజిక న్యాయం మరియు పని హక్కు పట్ల నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.ఇది రాజకీయ మరియు నైతిక పోరాటం. ఎంజిఎన్ఆర్ఇజిఎ, గాంధీజీ వారసత్వం మరియు పేదలకు న్యాయం అనే రాజ్యాంగ వాగ్దానాన్ని రక్షించడానికి పార్టీ లకు అతీతంగా అందరం ముందుండి పోరాటం చేద్దాం.

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మండల టీడీపి నాయకులు హెచ్చరించారు. శనివారం మండలంలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండిచారు,ఎమ్మెల్యే గురించి మాట్లాడే హక్కు వారికి లేదన్నారు,మీరు గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసిన రోడ్లకు ఇంతవరకు ఒక్కటి కూడా నిధులు మంజూరు చెయ్యలేదు అవి శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి, అంతే తప్పవాటిగురించి మాట్లాడే నాధుడు లేరన్నారు, మీరు వదిలేసిన వాటిని మా ప్రభుత్వంలో నిధులు మంజూరి చేసి పనులు ముందుకు సాగుతున్నాయని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న అభివృద్ధి నీ చూసి ఓర్వలేకే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేపడితే ఇకపై సహించెందలేదని హెచ్చరించారు. ఒక దళిత యువకుడిని హత్యచేసి డోర్ డెలివరీ చేసిన మీరు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, సొసైటీ చైర్మన్ తోటకూరీ వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జి మోసం రాము,కో, క్లస్టర్, రసూల్, బిసి సెల్ అధ్యక్షులు ముప్పనబోయన నాగరాజు, రైతు సంఘం అధ్యక్షులు లంబు వాసు, సీనియర్ నాయకులు బండారు శివయ్య ,కారం రత్తయ్య, భూతి ఇంచార్జ్ బోడా వెంకటేశ్వర్లు పలువురు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.